జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 226 | హైదరాబాద్, జూన్ 5 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# టీఆర్ఎస్ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి ఈటెల రాజీనామా



19ఏళ్ళ అనుబంధాన్ని తెంచుకున్నట్లు వెళ్ళండి

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్నో సార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన

బంగారు తెలంగాణ సాధించాలంటే గ్రామాలు బాగుపడకుండా సాధ్యం కాదు

మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఈటేల

**కామెర వెంకటస్వామి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 05, ప్రజాపాలన :తన వివరణ తీసుకోకుండానే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. 19 ఏళ్ల తెరాస అనుబంధానికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. హైదరాబాద్ శివారు శామీర్‌పేట నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్నో సార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. గతంలో 17 మంది రాజీనామా చేస్తే కేవలం ఏడుగురు మాత్రమే గెలిచారన్నారు. తెరాస నుంచి ఎన్నిసార్లు బీఫాం ఇచ్చినా తాను గెలిచానని చెప్పారు.

(మిగతా 2లో..)

- టీఆర్ఎస్ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు
- రాత్రికి రాత్రే తానను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారు ఉరిశిక్ష పడ్డ ఖైదీకి కూడా చివరి కోరిక అడుగుతారు.కానీ తన వివరణ అడగకుండానే మంత్రి పదవి నుంచి తప్పించారు
- ఓ అనామకుడు లేఖ రాస్తే మంత్రి మీద విచారణ చేస్తారా? అని ప్రశ్నించారు
- ఏం జరిగిందో కూడా తెలుసుకోకుండా చర్యలు తీసుకున్నారన్నారు. కనీసం తన వివరణ కూడా అడగలేదన్నారు
- హుజురాబాద్‌లో ఏ ఎన్నిక జరిగినా పార్టీని గెలిపించుకున్నాం. ప్రాణం ఉండగానే నన్ను బొందపెట్టాలని ఆదేశాలిచ్చారు
- నన్ను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని హుజూరాబాద్ ప్రజలు చెప్పారు. పదవుల కోసం నేను ఏనాడూ పాకులాడలేదు.
- తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశా..
- అది ప్రగతిభవన్ కాదు బానిస భవన్ ఆత్మ గౌరవాన్ని చంపంకుని ఉంటున్నారు
- సీఎంవోలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐఏఎస్ ఒక్కరైనా ఉన్నారా? అని ఆయన ప్రశ్నించారు

# కమలా హ్యారిస్‌తో ఫోన్ లో చర్చించిన మోదీ



ఢిల్లీ ,జూన్ 4: అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ లో మాట్లాడారు. కోవిడ్-19టీకాల విషయంలో యుఎస్ అనుసరిస్తున్న “ప్రపంచవ్యాప్తంగా టీకా పంపిణీ వ్యూహంలో భాగంగా, భారతదేశంతో సహా ఇతర దేశాలకు అందుబాటు లోకి తెచ్చేందుకు యుఎస్ దగ్గరున్న ప్రణాళికలను గురించి ప్రధాన మంత్రితో కమలా హ్యారిస్ ఈ సందర్భంగా చర్చించారు. యుఎస్ తీసుకొన్న నిర్ణయానికి, అలాగే యుఎస్ ప్రభుత్వం వైపు నుంచి, వ్యాపారాల నుంచి, యుఎస్ లోని నిర్వాసితుల నుంచి ఇటీవలి కాలం లో భారతదేశానికి అందించిన సహకారానికి హ్యారిస్ కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కరోనా టీకా తయారీ రంగం సహా, యుఎస్ కు, భారతదేశానికి మధ్య సంబంధాలు బలపరచే దిశ లో ప్రస్తుతం సాగుతున్న ప్రయాసల ను గురించి వీరిద్దరూ చర్చించారు. భారతదేశం- అమెరికా

(మిగతా 2లో..)



## కిడ్నాప్ తరహాలో జర్నలిస్ట్ అరెస్టా?: సంజయ్

హైదరాబాద్, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: 'ప్రభుత్వ లోపాలను ఎండగడితే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తారా?'అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం గుర్రంపోడు తండాలోని గిరిజన భూముల కబ్జా బాగోతాన్ని మీడియాలో కవర్ చేసినందుకు జర్నలిస్ట్ రఘుపై కేసు పెట్టారని తెలిసిందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక జర్నలిస్ట్‌ను కిడ్నాప్ తరహాలో అరెస్టు చేస్తారా అని నిలదీశారు. జర్నలిస్ట్ రఘు అరెస్ట్‌ను ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తడమే మీడియా బాధ్యత అని, అక్రమ కేసులతో మీడియా గొంతును మూయించాలని రాష్ట్ర ప్రభుత్వం

(మిగతా 2లో..)

# పోలీసులు మానవత్వంతో పనిచేయాలి: సీతక్క



వరంగల్,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:నిన్న జరిగిన ఘటనలో డీసీపీ రక్షిత ప్రమేయం లేదని, ఆమెకు ఎలాంటి సంబంధం లేదని ఏసీపీ రంగస్వామి ప్రకటనపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసీపీ ప్రటకన వందకు వంద శాతం తప్పని అన్నారు. అక్కడ జరిగిన వాస్తవాన్ని తెలుసుకుని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలని, పోలీసులు మానవత్వంతో పనిచేయాలని సూచించారు. వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నిలు చేయకూడదన్నారు. తనవాళ్లు ములుగు కలెక్టరేట్ నుంచి వెహిల్ పాస్ తీసుకుని హైదరాబాద్ బయలుదేరారని రామంతపూర్‌లో పోలీసులు తమవాళ్ల వాహనాన్ని ఆపారని, ఎమ్మెల్యే సీతక్క వాహనమని, ఆమె తల్లి ప్రమాదంలో ఉందని చెప్పినా డీసీపీ వినలేదని అన్నారు. తాను ఫోన్‌లో మాట్లాడే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదని, చివరికి వీడియో కాల్‌లో మాట్లాడతామని అన్నా ఆమె స్పందించలేదన్నారు. ఇది వాస్తవమని సీతక్క స్పష్టం చేశారు. అవాస్తవాలు చెప్పి ప్రజల మనోభావాలు దెబ్బతీయకూడదని అన్నారు.కరోనాతో బాధపడుతున్న తన తల్లికి బ్లడ్ ఇచ్చేందుకు వెళ్తున్న..

(మిగతా 2లో..)

## తెలుగు రాష్ట్రాల హోంశాఖలపై తెలంగాణ హైకోర్టు అసహనం





హైదరాబాద్,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల హోంశాఖలపై తెలంగాణ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర భద్రత కమిషన్, ప్రజా ఫిర్యాదుల సంస్థ ఏర్పాటులో జాప్యంపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను 4 వారాల్లో అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. విఫలమైతే ఇరు రాష్ట్రాల హోంశాఖ ముఖ్యకార్యదర్శులను.. విచారణకు పిలవకతప్పదని హైకోర్టు హెచ్చరించింది. తదుపరి విచారణ జులై 9కి కోర్టు వాయిదా వేసింది. భద్రత కమిషన్, ప్రజా ఫిర్యాదుల సంస్థ ఏర్పాటు చేయాలని, 2017లో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సుమోటోగా హైకోర్టు విచారణ జరిపింది.

# టిమ్స్‌లో 150 ఐసీయూ బెడ్స్‌ను ప్రారంభించిన కేటీఆర్



హైదరాబాద్, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:గచ్చిబౌలి టిమ్స్‌ను రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా హైసియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 150 ఐసీయూ బెడ్స్‌ను ప్రారంభించారు. అనంతరం కరోనా వార్డులను కేటీఆర్ కలియ తిరిగారు. కరోనా బాధితులను పరామర్శించి.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 1200 బెడ్స్‌తో కరోనా రోగులకు సేవలు అందుతున్నాయి. కొత్తగా ప్రారంభించిన 150 పడకలను రూ. 15 కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైసియా సభ్యులకు కేటీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ప్రస్తుత లాక్‌డౌన్ ముగిసేలోగా రెండో దశ తీవ్రత తగ్గే అవకాశం ఉందన్నారు. మళ్లీ సాధారణ జీవనం గడిపే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు అంచనా వేస్తున్నారు అని తెలిపారు. కరోనా విజృంభించినప్పటి నుంచి విరామం లేకుండా వైద్య సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా నివారణ చర్యలు చేపట్టామన్నారు. సూపర్ స్ప్రెడర్లకు ప్రాధాన్యతా క్రమంలో టీకాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రపంచానికే వ్యాక్సిన్ రాజధానిగా ఉన్నామని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రం అనాలోచిత నిర్ణయాల వల్ల మందకొడిగా వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. విదేశాల్లో 50 కోట్ల ఆస్ట్రాజెనికా డోసులు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. టీకాలు కొనకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. పావలా శాతం టీకాలు లేకుండా ఎగుమతి చేపట్టారు. ఇకనైనా కేంద్రం మేల్కొని విదేశాల్లోని టీకాలు తెప్పించాలని సూచించారు. టిమ్స్‌లో నెలకొన్న సమస్యలతో పాటు వైద్యుల సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో విపత్తు నుంచి బయటపడుతామని కేటీఆర్ పేర్కొన్నారు.



# టీఆర్ఎస్ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి ఈటెల రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

**అప్పుడు ధర్మాన్ని.. ఇప్పుడు అణచివేతలను..**

"అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి అసెంబ్లీలో నన్ను అవహేళన చేశారు. పట్టుమని పది సీట్లు గెలవలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద దెబ్బకొడితే రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లాం. ప్రలోభాలకు లొంగకుండా ఉద్యమకా రులను కరీంనగర్ ప్రజలు గెలిపించారు. అప్పుడు కేసీఆర్ ధర్మాన్ని నమ్ముకుంటే.. ఇప్పుడు డబ్బు అణచివేతలను నమ్ము కున్నారు. కుట్రలు, కుతంత్రాలతో తాత్కాలికంగా విజయం సాధించొచ్చు. ఆత్మగౌ రవం, బాధ్యతలేని మంత్రి పదవి అవసరం లేదని చెప్పా. ప్రగతి భవన్ కాదు.. బానిసల నిలయంగా పెట్టుకోవాలని చెప్పా. సీఎంవోలో ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారైనా ఉన్నారా? ఆర్థిక శాఖ అధికారులతో సమీక్షలో ఆర్థికమంత్రి ఉండరు. దరఖాస్తు అందించి ఫొటో దిగేందుకు కూడా టీఎన్జీవోలకు అనుమతి ఇవ్వలేదు. నల్గొండ, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగిందో అందరికీ తెలుసు.అంటూ తన ఆవేదన వ్యక్తంచేశారు.

**ఆదాయపన్ను చెల్లించేవారికి రైతుబంధు ఇవ్వొదని చెప్పా**

అన్ని సంఘాలకు హక్కులు లేకుండా చేశారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను ఎత్తేసిన చరిత్ర ఆయనదే. తెలంగాణలో సమ్మెలు చేస్తే సమస్యలు పరిష్కారం కావు. ఇవాళ మనం చేసే పని సమైక్యపాలనలో చేసి ఉంటే తెలంగాణ వచ్చేదా? రైతుబంధును ఆదాయపన్ను చెల్లించేవారికి ఇవ్వొద్దని.. వ్యవసాయం చేయనివారికి రైతుబంధు ఇస్తే ఉపయోగం ఉండదని చెప్పాను. పొలం సాగు చేస్తున్నరైతులకు రైతుబంధు ఇస్తే బాగుంటుందని చెప్పా. బంగారు తెలంగాణ సాధించాలంటే గ్రామాలు బాగుపడకుండా సాధ్యం కాదు. రాష్ట్రంలో ధాన్యం కొనే స్థాయి రైస్ మిల్లర్లకు లేదు.. రాదు కూడా. ఐకేపీ కేంద్రాలు ఉంటాయి.. ధాన్యం కొంటారని చెప్పా.. ఇదేమైనా తప్పా?అంటూ వివరించారు.

**నయీం బెదిరించినా భయపడలేదు**

చాలా విషయాలపై మాట్లాడుతున్నాననే నాపై కుట్రలు చేశారు. నేనెప్పుడూ భయపడలేదు.. భయపడను కూడా.. నయీం రెక్కీ నిర్వహించి బెదిరించినా భయపడలేదు. వందల మంది బలిదానాలు చేస్తేనే తెలంగాణ వచ్చింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కుట్రలతోనే ఎంతో మందిని పార్టీ నుంచి బయటకు పంపారు. నాపై తప్పుడు రాతలతో కుట్రలు, కుతంత్రాలు చేశారు. కష్టపడి పనిచేస్తేనే నాకు పదవులు ఇచ్చారు. రాష్ట్రంలో ఒక్క మంత్రి అయినా స్వేచ్ఛగా పనిచేస్తున్నారా? నేను చెబుతోంది నూటికి నూరు శాతం వాస్తవాలే.అంటూ పేర్కొన్నారు.

**ఎమ్మెల్యేలపై , మంత్రుల పై లేని నమ్మకం.. 4కోట్ల ప్రజలపై ఉంటుందా?**

నేను బానిసను కాదు.. ఉద్యమసహచరుడిని. నక్సల్స్ తరహాలో తెరాస అజెండా ఉంటుందని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పారు. విరసం నేత వరవరరావు జైలులో ఉంటే కనీసం పరామర్శించే ప్రయత్నం చేయలేదు. కాంగ్రెస్ హయాంలో నేను తెచ్చుకున్న గోదాములు మూసివేయించారు.119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది మంత్రులపై నమ్మకం లేకపోతే 4 కోట్ల ప్రజలపై నమ్మకముంటుందా? మెజార్టీ ఉన్నప్పటికీతెదేపా ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారు. 90 మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. ఎందుకు కొన్నారు? 2018 ఎన్నికల తర్వాత ఇన్నిసీట్లు వస్తాయని ఊహించలేదని మీడియా సమావేశంలో చెప్పా. ఆ మాటలను కూడా వక్రీకరించారు. నా నెత్తిని కొట్టే ప్రయత్నం చేశారు.. తప్పకుండా మీ నెత్తిని కూడా కొట్టేవారు ఉంటారు. ఎమ్మెల్యే పదవి నుంచి మీరు తీసే ముందు నేనే తప్పుకుంటా. తెలంగాణ సమాజంలో నేను సంపాదించుకున్న పేరును దెబ్బతీసే ప్రయత్నం చేశారు. హుజూరాబాద్ ప్రజలు డబ్బు సంచులను, కుట్రలు, కుతంత్రాలను బొందపెడతారు. జర్నలిస్ట్ రఘు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నా. వెంటనే ఆయనపై నమోదు చేసిన కేసులను వెనక్కి తీసుకోవాలి. తెలంగాణ ప్రజలకు నేను దూరం కాను. నియోజకవర్గ ప్రజలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా" అని ఈటల చెప్పారు. ఈటలతో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీఛైర్‌పర్సన్ తుల ఉమ సహాపలువురు నేతలు తెరాస ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఈటల ప్రకటించారు.

## మత్స్యగిరి ఆలయంలో హనుమాన్ జయంతి

వలిగొండ ప్రజా ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం గల శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం గుట్ట పైన శుక్రవారం రోజున శ్రీ హనుమన్ జయంతి సందర్భముగా లోక కల్యాణంకై మరియు కరోనా వ్యాధి నివారణ తొందరగా జరిగి ప్రజలంతా ఆరోగ్య, సుఖ శాంతులతో ఉండాలని కోరుతూ,శ్రీ అభయ ఆంజనేయ స్వామి కి సుగంధ ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం,నాగవళి దళార్చన అర్చకులచే అంతరంగికముగా నిర్వహించబడినది.స్వామి వారి సేవలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె రవికుమార్,చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ధర్మకర్తలు,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు మానవత్వంతో పనిచేయాలి: సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

తన బంధువుల పట్ల డీసీపీ రక్షిత దురుసుగా ప్రవర్తించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. వెహికల్ పర్మిషన్ ఉన్నా పోలీసులు ఆరగంట సేపు నిలిపివేశారన్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పరిస్థితే ఇలా ఉంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటంటూ ప్రశ్నించారు. సీతక్క వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## కిడ్నాప్ తరహాలో జర్నలిస్ట్ అరెస్టా?: సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

అనుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో ఉందన్న విషయాన్ని మరిచిపోవద్దని సంజయ్ హితవు పలికారు.

## కమలా హ్యారిస్‌తో ఫోన్ లో చర్చించిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యానికి గల సామర్థ్యాన్ని, దీనితో పాటు మహమ్మారి తాలూకు దీర్ఘకాలిక ఆరోగ్య సంబంధిత ప్రభావాన్ని పరిష్కరించడం లో క్వాడ్ తాలూకు టీకా కార్యక్రమాన్ని గురించి కూడా ప్రస్తావించారు.

## భవన నిర్మాణ కార్మికులు ఆదుకోండి:ఎల్తూరి శంకర్



బెల్లంపల్లి జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు కరోనావల్ల తినడానికి తిండి లేక చేయడానికి పని లేక లాక్ డౌన్ పలితంగా పస్తులుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారికి కార్మిక సంక్షేమ నిధి నుండి ప్రతి నెల 7500 రూపాయలు నగదును అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.శుక్రవారంనాడు ఆయన మాట్లాడుతూగత రెండు నెలలుగా రెండో దశలో కరోనా విజృంభణ మూలంగా రాష్ట్రంలోని అసంఘటిత రంగంలోనీ ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది వంది కార్మికులు ఉపాధి లేక ఆకలితోఅలమటిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి లో తమశ్రమను దారబోస్తున్న కార్మికులను ఆదుకోవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందిని లాక్ డౌన్ విధించగానే సరిపోదని కార్మికుల, కూలీల, బ్రతుకు తెరువు కూడా చూడాలని ఆయన అన్నారు,కార్మిక సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయలు వున్నాయి కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి కార్మి కునికి సంక్షేమ బోర్డు ద్వారా నెలకు 7500 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా కమిటీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూన్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం బెల్లంపల్లి పట్టణంఅధ్యక్షుడు దాసరి బానయ్యా,ప్రధాన కార్యదర్శి ఎల్తుర్ శంకర్,నాయకులు చిప్పకుర్తి బాపు, ఆవునూరి రాజు, ఆర్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రఘును వెంటనే విడుదల చేయాలి

**సిపిఐ (ఎంఎల్ )రెడ్ స్టార్ కమిటీ సభ్యుడు గోగర్ల తిరుపతి**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 04(ప్రజా పాలన ప్రతినిధి) : తొలి వెలుగు యాంకర్, సీనియర్ జర్నలిస్ట్, రఘు ను వెంటనే విడుదల చేయాలని, అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నట్లు సిపిఐ (ఎంఎల్ )రెడ్ స్టార్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గో గర్ల తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మల్కాజిగిరి లోని జర్నలిస్ట్ రఘు ఇంటిలోకి పోలీసులు చొరబడి రఘును భయబ్రాంతులకు గురి చేసి, ఒక ఉగ్రవాది లా కండ్లకు గంతలు కట్టి, చేతులు కట్టేసి, జీపులో ఎక్కించుకొని పోయి అక్రమంగా అరెస్టు చేయడం, ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమే అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే జర్నలిస్టులపై ప్రభుత్వం తీరు సరైనది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మీడియా గొంతు నొక్కాలని ప్రయత్నం చేస్తుందని, ప్రశ్నించే జర్నలిస్టులపై కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ లోపాలు అక్రమ భూకబ్జాలు రిజిస్ట్రేషన్లపై, అవినీతిపై తప్పులు ఎత్తి చూపుతున్న రఘు పై అక్రమ అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం సమంజసం కాదన్నారు. వెంటనే బేషరతుగా జర్నలిస్ట్ రఘు ని విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

## కోవిడ్ బాధితులుకు కౌన్సలింగ్

**తహసీల్దార్, ఎంపీడీఓ, ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే**



మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండల కోవిడ్ అధికారులు %వీతీశీ% డి సైధులు, ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి, %ంఱ% రమేష్, %జుశీజూతీస% రాజారావు ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య ఖమ్మంపాడు జిపి సిబ్బంది పారామెడికల్ సిబ్బందితో కలసి గ్రామ%శీ%లోఉన్న కోవిడ్ బాధితుల ఇంటికి తిరిగి గ్రామంలో ఉన్న ఐసొలేషన్ సెంటర్ కు పంపినారు. గ్రామ%శీ%లో కోవిడ్ కేసుల పెరుగుతున్న కారణంగా కరోనా కేసులు అదుపు చేయటం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. కోవిడ్ కట్టడికి సహకరించని వారి పై తగు చర్యలు తీసుకుంటాం, అని మండల కోవిడ్ కంట్రోల్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ, జిపి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరుకల కులస్తుల పై అక్రమంగా కేసులు బనాయిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**– తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం**




అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తుల పై అక్రమంగా కేసులు బనాయించి తీవ్ర చిత్రహింసలకు గురి చేస్తున్న ఖానాపూర్ సిఐ, మున్సిపల్ కమిషనర్ లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమాజిగూడ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుతాడి కుమార్, లోకిని రాజు లు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండలం లో దాదాపు 40 కుటుంబాలు పందుల పెంపకంతో జీవనోపాధిని గడుస్తున్నాయి అని అన్నారు. కాగా కొంతమంది మధ్యవర్తి దళారులతో ఖానాపూర్ సి ఐ( శ్రీధర్ గౌడ్), మున్సిపల్ కమిషనర్ లు చేతులు కలిపి గత నెల 28న 11 మంది ఎరుకల కులస్థాల మీద అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలిపారు. ఎరుకల కులస్తులకు ముఖ్య ఉపాధి పందుల పెంపకం, అయిన రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాంతాల నుంచి పందులను పట్టే వాళ్ళని రప్పించి ఎరుకల కు జీవనోపాధి లేకుండా చేస్తుందని అన్నారు. తద్వారా మా కులస్తులు జీవనోపాధి లేకుండా అనేక ఆర్థిక క ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకొని ఎరుకలి కులస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఖానాపూర్ సిఐ, మున్సిపల్ కమిషనర్లపై ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేసి వారి పై చట్ట పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యువత కన్వీనర్ రాధాకృష్ణ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాలయ్య, నాయకులు రాజేశ్వర్,చిన్నపోయా, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జర్నలిస్ట్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లాప్‌టాప్ బహుకరణ




కుకట్‌పల్లి:జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారిపై యుద్ధం చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందికి అండగా ఉండి మానవత్వాన్ని చాటుకున్నారు కూకట్‌పల్లి జర్నలిస్ట్‌లు. నిత్యం వందలాది మందికి కోవిడ్ పరిక్షలు నిర్వహించడం, కోవిడ్ వ్యాక్సిన్‌లు వేస్తు సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందు పరచడానికి కష్టంగా ఉందని తెలుసుకున్న కూకట్‌పల్లి జర్నలిస్ట్‌లు రాహుల్ ప్రదీప్, ఎం.ఏ.కరీమ్, నూతల పాటి శ్రీనివాస్, నాగార్జున, శ్రీధర్ పంతులు, సురేష్‌లు తమతో పాటు దాతల సహాయంతో కూకట్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శివ కుమార్‌కు శుక్రవారం లాప్‌టాప్‌ను అందజేశారు. ఆరోగ్య కేంద్రానికి లాప్‌టాప్ బహుకరించడానికి స్థానిక వ్యాపార వేత్త అభినేని హర్ష, కూకట్‌పల్లి నియోజకవర్గం టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పాతూరి గోపి, టీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, పిడికిటి గోపాల్ చౌదరిల సహకారం అందించినట్టు జర్నలిస్ట్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివ మాట్లాడుతూ కరోనా విజృంభణలోను నిత్యం వార్తలు సేకరిస్తు సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్ట్‌లు సామాజిక బాధ్యతగా ఆరోగ్య కేంద్రానికి ఆన్‌లైన్ కోసం లాప్‌టాప్‌ను బహుకరించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్‌లు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరోనా బందోబస్తులో ఉండగా సీఐపై బైకుతో దూసుకెళ్లిన వ్యక్తి...

జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని గురువారం రోజున బైపాస్ రోడ్డులో కరోనా బందోబస్తులో భాగంగా రూరల్ సీఐ కృష్ణ కుమార్ బైక్ రాగానే ఆపే ప్రయత్నం చేశారు. హైస్పీడుతో బైకును ఆపకుండ సీఐపై దూసుకెళ్లి పరార్ అయ్యాడు. సిఐకి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. సీసీ ఫుటేజీలో స్కూటీ నంబర్ ప్లేట్ లేకపోవడంతో నిందితునికోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## నిబంధనలు ఉల్లంఘించిన 37 మంది పై కేసులు నమోదు

బెల్లంపల్లి జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలో లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై తిరుగుతున్న 37 మంది యువకులను పట్టుకొని కేసులు నమోదు చేసి వాహనాలను షీజ్ చేసినట్లు బెల్లంపల్లి ఏసిపి రెహ్మాన్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రడగంబాల బస్తి, రైల్వే రడగంబాల బస్తీ ,స్టేషన్ పెద్దనపల్లి మరియు కాల్టెక్స్ ఏరియాలో అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న వారిని పట్టుకొని వారికి మొబైల్ టెస్టింగ్ వెహికిల్ ద్వారా సుమారు 37 మంది యువకులకు కరోన టెస్ట్ చేయించడం జరిగిందని వారందరికి కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్లమీద అనవసరంగా తిరగొద్దని హెచ్చరించి వారందరి మీద కేసులు నమోదు చేసి వారి వాహనములను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వారందరిని బెల్లంపల్లి లోని సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు గల కోవిడ్ ఐసోలేషన్ కేంద్రానికి తీసుకెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మళ్ళీ అనవసరంగా రోడ్ల మీదకు రావద్దని హెచ్చరించి పంపడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపీ రెహమాన్ తో పాటు బెల్లంపల్లి వన్ టౌన్ సి ఐ ముస్కే రాజు, బెల్లంపల్లి రూరల్ సిఐ జగదీష్, బెల్లంపల్లి టు టౌన్ ఎస్ఐ భాస్కర్ రావు, నేన్నెల్ ఎస్సై రమాకాంత్, ట్రైనింగ్ ఎస్ ఐ విక్రమ్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## పోలీసుల రక్షణ మన అందరి బాధ్యత

**– కమిషనర్ కి పెన్ స్ప్రే శానిటీజర్ ల అందజేత**

**– సామ్రాట్ అశోక చారిటబుల్ ట్రస్ట్**



అమీర్ పేట్ జోన్ (ప్రజాపాలన ప్రతినిధి ) : కోవిడ్ మహమ్మారి తో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న ప్రస్తుత పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తున్న పోలీసులను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని సామ్రాట్ అశోక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ సజ్జనార్ ను కలిసి పెన్ స్ప్రే శానిటైజర్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సోమాజిగూడలోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలు లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కరోనా సోకిన ఎందరో పోలీసులు మరణించడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సమయంలో పోలీసులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లికార్జున్, ధర్మేంద్ర పూజారి, గడ్డం శ్రీనివాస్, డాక్టర్ అరుణ్ జై, బస్వరాజ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కరొనాతో ఐసోలెషన్‌లో ఉన్న కార్మికులకు మస్టర్లు ఇవ్వాలి :ఐటిఎఫ్

భద్రాద్రి, కొత్తగూడెం, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరొనవచ్చిఐసోలేషన్ లోఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మస్టర్లు ఇవ్వాలని.కరొన తోమరణించిన కార్మికులకు 15లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చెస్తు ఈ రొజు బంగ్లాస్ లొకరపత్రాలు తో మిటింగ్ నిర్వహించటం జరిగింది. ఈసందర్బంగా ఇఫ్టూ . %ంఎఎఙఙ% రాష్ట ఉపాధ్యక్షు యన్ .సంజీవ్ మాట్లాడుతు ఐసోలేషన్ లో ఉన్న కార్మికులకు మస్టరు ఇవ్వాలని. కరోనా నిర్ధారణ పరీకలు అందరికి ఉచితంగా చెయాలని. కార్మికులకు మాస్కులు.షానిత్తైజర్ .గ్లవుజులుఇవ్వాలని.సింగరెణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికల పట్ల నిర్లలక్షవైకరి మానుకొవాలని కరొన తో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని దిని పై యాజమాన్యం తక్షణ మే స్పందించి కార్మిక కుటుంబాలను అదుకొవాలని డిమాండ్ చెశారు.ఇప్పకె అనెక మంది కార్మికులు కరొన తో మరణించారని అనారు.డిపార్ట్ మేట్ల వద్ద నే కార్మికులకు టెస్టులు చెయాలని అనారు., ప్రభుత్వం కరోనా నిర్దారణ టెస్టులు చేయడం తగ్గించి, కరోనా వ్యాధి తగ్గినట్లుగా దొంగలెక్కలు చెప్తుందనీ, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ఇంటింటికీ వెళ్లి కరోనా టెస్టులు నిర్వహించాలనీ, కరొన వచ్చి ఇంటి వద్ద ఉన్న కార్మిక కుటుంబాలను ఆర్దికంగా ఆదుకొవాలని అనారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టూ కొత్తగూడెం ఏరియ అద్యక్షులు పి.సతీష్ .సరళ,రొజ.ప్రమిల.లలిత.రామక్రిష్ట.రొజ. .హాస్లి.కాంతి.తదితరులు పాల్గొన్నారు..



## చెట్లు నాటడమే కాదు సంరక్షణా మన బాధ్యత:ఎమ్మెల్యే



జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో గ్రీన్ ఫ్రైడేలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత మనదేనని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని డివైడర్ల మధ్యన నాటిన మొక్కలకు నీళ్లుపట్టి నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని భావితరాలకు వృక్షసంపదను అందించాలనే లక్ష్యం మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్ కౌన్సిలర్ ఒద్ది శ్రీలత రామ్మోహన్ భోగప్రవీణ్ పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలో ఆగని సంక్షేమం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని 7 వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజి నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా మహమ్మారి అతలాకుతలం చేస్తున్నప్పటికి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. సంవత్సరన్న కాలంగా కరోనా మహమ్మారితో తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నామని అయిన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ సంక్షేమం ఆపకుండ ఉందన్నారు. ప్రతివార్డులో మొక్కలు నాటేందుకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని భావితరలకు వృక్షసంపదను అందించాలని కోరారు. కరోనా నివారణకు ప్రతివార్డులో హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి చేసుకోవాలని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్ధానిక కౌన్సిలర్ వల్లెపు రేణుకమొగిలి కౌన్సిలర్లు గుగ్గిళ్ల హరీష్ పంబాల రాము మల్లవ్వ తిరుమలయ్య క్యాదాసు నవీన్ రాజ్ కుమార్ ఆనంద్ రావు వొళ్ళెం మల్లేశం కత్రోజ్ గిరి శరత్ రావు లక్ష్మణ్ వెంకటేష్ ప్రతాప్ అడువాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ఆదుకోవాలి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన ఉద్యమకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యమంలో ముందుండి ఎంతో మంది ఉద్యమకారులు తమ సర్వస్వాన్ని కోల్పోయి ఆర్థికంగా చితికి జీవనోపాది కోల్పోయారని ఆయన అన్నారు. కేసీఆర్ పేద ప్రజలను గుర్తించి వారికి అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఉద్యమకారులకు కూడా అందించి మరో చరిత్ర తిరగ రాయాలి,ముఖ్యంగా పెన్షన్ అందించి ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనార్ధన్,శ్రీను,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ కోసం ఆత్మహత్య



బెల్లంపల్లి జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:అక్క తమ్ముళ్ల మధ్యన జరిగిన సెల్ఫోన్ వివాదం ఆత్మహత్యకు దారి తీసింది.వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చిన్న బూద గ్రామానికి చెందిన టేకుమట్ల సత్యనారాయణ వరలక్ష్మి దంపతుల కూతురు టేకుమట్ల స్నేహిత (20) ఇంటర్మీడియట్ చదువుతోంది గురువారం ఉదయం తన తమ్ముడు స్నేహిత సెల్ఫోన్ కోసం వివాదం జరిగి క్షణికావేశంలో తన ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సమ్మయ్య మాట్లాడుతూ యువతీ యువకులు క్షణికావేశానికి పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం ఉంటుందని ఆలోచనతో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాలే తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన తెలిపారు, స్నేహిత ఆత్మహత్య చేసుకున్న విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన ఎంపీపీ

బెల్లంపల్లి జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన భూమయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన ముప్పై రెండు వేల రూపాయల చెక్కును బెల్లం పల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ తన కార్యాలయంలో శుక్రవారం నాడు అందించారు.ఈ కార్యక్రమంలో మండల తెరాస నాయకులు అశోక్ గౌడ్, యువజన ప్రధాన కార్యదర్శి వినోద్, పలువురు తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరోనా కష్టకాలంలో ఎన్ఆర్ఐల సేవలు అభినందనీయం:సిపి వి. సత్యనారాయణ





మంచిర్యల జిల్లా ప్రతినిధి, జూన్ 05, ప్రజాపాలన :కరోనా కష్టకాలంలో అమెరికా ఎన్ఆర్ఐ సేవలు అభినందనీయమని రామగుండం సిపి వి. సత్యనారాయణ అన్నారు.కరోనా నేపథ్యంలో ఆక్సిజన్ అందక ఇబ్బందులకు గురవుతున్న కోవిడ్ బాధితుల పరిస్థితి గురించి మంచిర్యాల జర్నలిస్టుల ద్వారా సమాచారం తెలుసుకొన్న అమెరికాలోని గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ అధ్యక్షులు తాళ్లపెల్లి కిషన్ రావు కొందరు దాతలు విశ్వనాథ్ రెడ్డి,మెరుగ మోహన్ ల సహకారంతో మూడు లక్షల విలువచేసే మూడు ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ మిషన్లు స్వచ్ఛందంగా అందించగా రామగుండం సిపి సత్యనారాయణ, డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డిలు స్థానిక ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధుల తో కలసి శుక్రవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరవింద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి సమస్యలు కండంతరారకు చేరవేసి , ఎన్ఆర్ఐ ల దృష్టికి తీసుకుని వెళ్లిన మీడియా సేవలపట్ల ప్రశంసలు కురిపించారు. మాతృభూమిని , పుట్టిన ప్రాంతాన్ని ఎవరూ మరవకూడదని మానవత్వం గా తగిన సహాయం అందించి ఆపదకా లంలో అండగా నిలవాలని పేర్కొన్నారు.

మాతృభూమిపై మమకారంతో మంచిర్యాల జిల్లాలో కరోనా బారిన పడిన బాధితులకు ఉపయోగార్ధం ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ మిషన్లు స్వచ్ఛందంగా అందించి నట్లు గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ అధ్యక్షులు తాళ్లపెల్లి కిషన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు అమెరికా నుంచి ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ల్లో ని పలు పలు ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ మిషన్లు స్వచ్ఛందంగా అందించినట్లు పేర్కొన్నారు. కరోనా వైరస్ సోకి ఇబ్బందులకు గురవుతున్న బాధితుల పరిస్థితి గురించి మంచిర్యాల జర్నలిస్టుల ద్వారా తెలుసుకుని దాతలు విశ్వనాథ్ రెడ్డి, మోహన్ ల సహాకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి డి.ఉదయ్ కుమార్ రెడ్డి, పట్టణ సిఐ ముత్తి లింగయ్య, జర్నలిస్టులు దాసరి ఉమేష్, అంబిలపు శ్రీనివాస్, నరేష్, బన్న ఉపేందర్, మంద అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మెడిసిన్స్, నిత్యవసరాలు, ఆహారం, శానిటైజర్లు, మాస్క్ లు పంపిణీ చేస్తున్న ఆర్. కే .వై టీం



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద నివసిస్తున్న పేద ప్రజలకు శుక్రవారం నాడు ఆర్ .కే .వై టీం వారు అన్నదాన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. లాక్ డౌన్ మొదలు నుంచి అనేక ప్రాంతాలలో ఆర్. కే .వై టీం ద్వారా నిత్యవసర వస్తువులు ,భోజన వసతి ,మాస్క్ లు ,శానిటైజర్లు ,ఉచిత మెడిసిన్స్ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని టీం సభ్యులు తెలియజేశారు. ఆర్ కే వై టీం చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి రోగం అంతమయ్యేవరకు మనమందరము నిష్క్రమించు కుండా పార్టీలకు అతీతంగా ,రాజకీయాలను పక్కన పెట్టి పేద ప్రజలకు సేవ చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు అంతేకాకుండా శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు తమ ట్రస్టు ద్వారా కూడా అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నటువంటి విషయం అందరికి తెలిసిందే కావున కరోనా బారిన పడి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మేము ,మా టీం సభ్యులు ముందుంటామని కోరుతూ ,మా యొక్క సహాయం కోసం ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలుపవలసిందిగా నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్ .వినోద్ యాదవ్ .గణేష్ ముదిరాజ్ ,జాజి రావు శ్రీను .రాము .చంద్రమసి రెడ్డి .సోను కుమార్ యాదవ్ .సోమయ్య యాదవ్ .బాలరాజు సాగర్ పాల్గొన్నారు.

## కరోనా పాజిటివ్ వచ్చినా అధైర్యపడకుండా ఉండాలి:కలెక్టర్



మేడిపల్లి, జూన్4 (ప్రజాపాలన ప్రతినిధి) కరోనా పాజిటివ్ సోకిన వారు ఏమాత్రం అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని వారికి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందిస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి అన్నారు. శుక్రవారం ఉప్పల్లోని మోడల్ మార్కెట్లో ఉన్న కరోనా టెస్టింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా టెస్టింగ్ చేసిన సమయంలో పాజిటివ్ వచ్చిన వ్యక్తులు ఏమాత్రం అధైర్యపడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వారి కుటుంబసభ్యులు సైతం భయాందోళనకు గురి కాకుండా ఉండాలన్నారు. కరోనా పాజిటివ్ సోకిన వారికి ప్రభుత్వం నాణ్యమైన చికిత్సతో పాటు అన్ని రకాలు మందులు అందచేస్తోందని కలెక్టర్ శ్వేతా మహంతి వివరించారు. ఈ సందర్భంగా టెస్టింగ్ సెంటర్లో పాజిటివ్ సోకిన వారికి కలెక్టర్ శ్వేతా మహంతి స్వయంగా మెడికల్ కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునావు, ఉప్పల్ తహశీల్దార్ గౌతమ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సౌందర్యలత, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ ని సానిటైజ్ చేసిన శేరిలింగంపల్లి కోవిడ్ రక్ష టీమ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో కరోనా మొదలైనప్పటి నుండి లాక్ డౌన్ కి, సెలవులకు అతీతంగా రాత్రి అనక పగలు అనక మన అందరి క్షేమం కోసం పోరాడుతున్న వారిలో పోలీస్ వ్యవస్థ ఒకటి, ఫ్రంట్ లైన్ కోవిడ్ వారియర్స్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని శుక్రవారం రాజు శెట్టి కురుమ అధ్వర్యంలో చందానగర్ పోలీస్ స్టేషన్ ని శేరిలింగంపల్లి కోవిడ్ రక్ష టీమ్ సానిటైజ్ చేయడం జరిగింది. ప్రజా శ్రేయస్సు కొరకై నిరంతరం కృషి చేస్తున్న పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి, ప్రతిరోజూ పోలీస్ స్టేషన్ ని, అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ని కోవిడ్ రక్ష టీమ్ సానిటైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చందా నగర్ సి.ఐ కాస్ట్రో గారు, ఎస్.ఐ రాములు, ఎస్.ఐ వెంకటేష్, సి.హెచ్ బాలరాజు, ఎల్లేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలి : రాష్ట్ర రైతు సంఘాల సలహాదారుడు మద్దుల బాల్ రెడ్డి



గుమ్మడిదల :- గుమ్మడిదల మండలంలోని గుమ్మడిదుల,కానుకుంట, కొత్తపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు తరలించిన దాన్యం భారీ వర్షాలతో పూర్తిగా తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతు సంఘాల సలహాదారుడు మద్దుల బాల్ రెడ్డి డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసిందని, దీనితో పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారని,తడిసిన దాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలని,లేని పక్షంలో రైతు కుటుంబాల ఉసురు రాష్ట్ర ప్రభుత్వానికి తగులుతుందని ఆయన హెచ్చరించారు.ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సుమారు 10 లారీల వరి ధాన్యం తడిసి ముద్దైన ఉంటుందని,కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సేఫ్టీ లేదని,అందుకే ధాన్యం భారీగా తడిసి ముద్దయ్యిందని, మండలంలో మొత్తం మూడు కేంద్రాల వద్ద సుమారు 30 లారీల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి పలువురు రైతులు ఉన్నారు.

### జె కె ఎం ఆర్ ఫౌండేషన్ సహకారంతో హైడ్రో క్లోరినేషన్ పిచికారి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు అంజి రావణ్



పరిగి 5 జూన్ ప్రజా పాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గుండాల్ మరియు కొత్తపల్లి గ్రామంలో జె కె ఎమ్ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మొత్తం హైడ్రో క్లోరినేషన్ తో పిచికారి చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు అంజి రావణ్ మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడడం తో సానుకూలంగా ఆయన స్పందించి శుక్రవారం రెండు శానిటేషన్ వాహనాలను పంపడం జరిగిందన్నారు.. కరోనా సమయంలో కరోనా ను నిర్మూలించు టకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమా%శీ%ల్లో పరిగి తాలూకా అంబేద్కర్ యువజన సంఘాల ఉపాధ్యక్షుడు జోగు భాస్కర్.... మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు...

## ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువుల పంపిణీ



మంచిర్యాల టౌన్, జూన్ 04, ప్రజాపాలన:మంచిర్యాల పట్టణంలోని సేవ భారతి ఏకలవ్య ఆశ్రమంలో లాక్ డౌన్ తో ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓవర్ బ్రిడ్జి అడ్డ కు చెందిన 40 మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన రఘునాథ్ వెరబెల్లి, రామ చారి, ఆనంద్ రావు రజినిష్ జైన్.ఈ సందర్భంగా రఘునాథ్ గారు మాట్లాడుతూ లాక్ డౌన్ తో ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు తమ వంతు గా నిత్యావసరాల వస్తువులు అందజేస్తున్నామని అన్నారు. గత సంవత్సరం కూడా లాక్ డౌన్ సమయంలో కూడా నిత్యవసర వస్తువుల మరియు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అన్నారు. ఈ ఏడాది కూడా లాక్ డౌన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు తమ హెల్ప్ లైన్ 9160603222ను సంప్రదిస్తే తమ వంతు సహాయం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, వెరబెల్లి రవీందర్ రావు, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, బల్ల రమేష్, నాగుల రాజన్న, తోట మల్లికార్జున్, పచ్చ వెంకటేశ్వర్లు, పల్లి రాకేష్, అమిరుషెట్టి రాజు, తరుణ్ , తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## మండలంలో 22 కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం 192 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు



# ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 05, జూన్ 2021**

## ఆధునిక వైద్య విధానాన్ని తెగనాడడం వెనుక అసలు కుట్ర

ఇప్పుడు మన రాష్ట్రంలో చాలా విచిత్రమైన, విషాదకరమైన ప్రహసనం సాగుతోంది. 'ఆనందయ్య ఇస్తున్న మందు కరోనాను నయం చేస్తుందన్న దాఖలాలు ఏమీ లేవు' అని ప్రభుత్వ ఆయుష్ విభాగం ప్రకటించింది. ప్రస్తుతం కంట్లో చుక్కల మందును ఉపయోగించవద్దని కూడా తెలిపింది. నిజానికి ఆనందయ్యకు విశేష ప్రచారం లభించింది ఈ కంట్లో వేసే చుక్కల మందు తోనే కదా. "ఇలా కంట్లో చుక్కలు వేశారో లేదో, అలా పేషెంటు దిగ్గున లేచి కూచున్నాడు" అన్న ప్రచారం, వీడియోలు తెగ వైరల్ అవబట్టే కదా వేల సంఖ్యలో ప్రజలు కృష్ణపట్నంలో పోగై లాఠీ దెబ్బలు తిన్నారు ? ఇప్పుడు ఆ చుక్కల మందు వలన కంటిచూపు దెబ్బ తింటుందా, లేక ఇంకా ప్రమాదకరమైన సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయా అన్నది పరీక్షించే పనిలో ఆయుష్ విభాగం ఉంది. ఆనందయ్య పంపిణీ చేసే పసరు మందు, గుళికలు మహా అయితే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచగలవేమో తప్ప కరోనాను నయం చేయవు అని చెప్పాక, వాస్తవం బైటపడ్డాక ఇంక ఆ నాటు మందు కోసం జనం వెంపర్లాడరు అని ఎవరైనా అనుకుంటే అది పొరపాటు. ఇప్పుడే అసలు డ్రామా మొదలైంది. ప్రధాన పత్రికలన్నీ 'ఆనందయ్య మందు పంపిణీకి అనుమతి' అన్న విషయాన్ని హైలైట్ చేశాయే తప్ప ఆ మందు కరోనాను నయం చేయదు అన్న అతి ముఖ్యమైన వాస్తవాన్ని, ప్రజలకు ప్రధానంగా తెలియజేయవలసిన వాస్తవాన్ని హైలైట్ చేయలేదు. చుక్కల మందుకు కూడా ఇవాళో, రేపో అనుమతి వచ్చేస్తుంది అన్న భావం స్ఫురించే విధంగా కూడా కొన్ని పత్రికలు రాశాయి. ఆనందయ్య విజయం సాధించినట్టు, ఇక యథావిధిగా మందును పంపిణీ చేయడమే తరవాయి అన్నట్టు రాశాయి. ఇక ఎమ్మెల్యే కాకాని గోవర్ధనరెడ్డి బృందం ఆనందయ్యను వెంటబెట్టుకుని అతగాడిని అభినందించడం (పని చేయని మందు తయారు చేసినందుకా?) రాబోయే కాలంలో మరెన్నో మందులను ఆనందయ్య కనిపెట్టనున్నాడంటూ ఊదరగొట్టడం చేశారు. త్వరలో ఆ మందును పంపిణీ చేయడానికి, అందునా భారీగా తయారుచేసి మరీ పంపిణీ చేయడానికి సిద్ధం అవుతున్నామంటూ ప్రకటించారు. కృష్ణపట్నంలో కరోనా ఎంతమందికి సోకిందో తెలుసుకోవడానికి వైద్య సిబ్బంది పరీక్షలు జరిపేందుకు అక్కడికి పోతే చాలామంది ముందుకు రాలేదు. అందరూ పరీక్షలు చేయించుకోవాలని చెప్పవలసిన బాధ్యత ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే ఆ ప్రస్తావనే చేయలేదు. అంటే పని చెయ్యని నాటుమందుకు వత్తాసు పలుకుతూ స్వయానా ఒక ఎమ్మెల్యే ప్రజల ఆరోగ్యాలతో, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడన్న మాట! కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా కృష్ణపట్నం వచ్చి ఆనందయ్యను అభినందించారని వార్తలు వచ్చాయి. అంటే ఆయుష్ విభాగం వచ్చిన నిర్ధారణ గురించి వారికేమీ పట్టలేదన్నమాట. ఇక ప్రతిపక్షనేత సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఈ పనిచేయని మందు ఘనత అంతా ఎక్కడ వైఎస్ఆర్‌సిపి స్వంతం చేసుకుంటుందో అన్న బాధతో కాబోలు, అసలు ఆనందయ్య మందుకు అనుమతులు ఇప్పించడం వెనుక ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి గారి పాత్ర కీలకం అంటూ ప్రకటించారు. చివరికి మన దేశ ఉపరాష్ట్రపతి పదవి ఒక నాటువైద్యుడికి కొమ్ము కాసే స్థితికి దిగజారింది. జిల్లా కలెక్టరు "చాలా విస్తృతంగా" ఆనందయ్యతోను, అధికార పార్టీ నేతలతోను ఆనందయ్య నాటుమందు పంపిణీ గురించి చర్చలు జరిపి చివరకు ఆ మందు సక్రమంగా పంపిణీ అయ్యేలా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని ప్రకటించారు ! ఇది మరీ దారుణం! ఒక నాటుమందు పని చేయదని చెప్పిన ప్రభుత్వమే ఆ మందు పంపిణీకి బాధ్యత వహిస్తుందని చెప్పడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? జిల్లాలో కరోనా నియంత్రణ గురించి ఇదే విధంగా శ్రద్ధ తీసుకుని వుంటే, ఆనందయ్య మందు విషయమై పనిగట్టుకుని సోషల్ మీడియా, ఇతర ప్రధాన మీడియా ప్రచారం చేసినప్పుడే- అంటే మే నెల మొదటి వారంలోనే జిల్లా కలెక్టరు గారు తగిన దృష్టి పెట్టి నియంత్రించి వుంటే ఇంత గందరగోళం జరిగివుండేదా? అధికార పార్టీ ప్రతినిధుల ఒత్తిడులకు లోనై ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సాగుతున్న రాజకీయ జూదంలో జిల్లా అధికారులు కూడా భాగస్వాములు కావడం అన్యాయం. ఆనందయ్య మందు కరోనాను నయం చేయదని తేల్చిన తర్వాత కూడా స్వయంగా కలిసి ఆనందయ్యను అభినందించిన రాజకీయ నేతలలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కూడా ఉన్నారు. ఆనందయ్య మందు పని చేయకపోయినా హాని ఏమీ చేయదు కదా అని పరోక్షంగా దానిని సమర్థిస్తున్నవారు కూడా ఉన్నారు. మొత్తంగానే ఆనందయ్య నాటుమందు ఉదంతం ఆ నాటు వైద్యానికి, ఆధునిక అల్లోపతి వైద్యానికి మధ్య ఒక పోటీ పెట్టే వాదనలను ముందుకు తెచ్చింది. అంతకన్నా ముఖ్యంగా ఆనందయ్య నాటుమందు ఉపయోగాన్ని ప్రశ్నించిన వారంతా కార్పొరేట్ ఆస్పత్రుల విచ్చలవిడి దోపిడీని సమర్థించే బ్రోకర్లని అంటూ ఒక నిందాపూర్వక ప్రచారం కూడా జరిగింది. కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీకి ఆనందయ్య మందు దీటైన సమాధానం అన్నట్టు ప్రచారం సాగింది. కొంతమంది ఆయుర్వేద వైద్యంలో డిగ్రీ పొందిన వారు సైతం ఈ ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఒకపక్క ఆయుష్ విభాగం ఆనందయ్య మందు వలన కరోనా నయం కాదని ప్రకటించినా, ఆ మందుకు అల్లోపతి వైద్యానికి పోటీ పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కోట్లాది ప్రజల ప్రాణాలతో తాము చెలగాటమాడుతున్నారని విస్మరిస్తున్నారు. ఇటువంటి ప్రచారమే దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ రూపాలలో సాగుతోంది. బాబా రాందేవ్ ఇటీవల అల్లోపతి వైద్యం పనికిమాలినదని వ్యాఖ్యానించి స్వపక్షం వారిచేత సైతం చీవాట్లు తిన్నాడు. అయినా వెనక్కి తగ్గకుండా తననెవరూ ఏమీ చేయలేరంటూ విర్రవీగుతూ ప్రకటలనలిస్తున్నాడు. అతనికి హర్యానా, యు.పి వంటి బిజెపి పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలు మద్దతు పలుకుతున్నాయి. కేంద్ర ఆరోగ్యమంత్రి హర్షవర్ధన్ ఒక నెల రోజుల క్రితం ఈ కరోనా ఉధృతి సమయంలో గోమూత్రం మీద, ఆవు పేడ మీద పరిశోధనలకు రూ.100 కోట్లు కేటాయించి అవి ఏవిధంగా కరోనాను నియంత్రించగలవో త్వరగా తేల్చి చెప్పమన్నాడు. ఇక కుంభమేళా లో గంగా స్నానం వలన కరోనా సోకదన్న ప్రచారం, గంగ నీటి ఔషధ గుణాల ప్రాశస్త్యం గురించి ప్రచారం విరివిగానే సాగింది. ఇప్పుడు ఆనందయ్య మందు కూడా ఈ జాబితాలో చేరింది. నిజానికి కరోనా జాతికి చెందిన ఒక తరహా వైరస్ వల్లనే కోవిడ్-19 మహమ్మారి సోకుతోందని కనిపెట్టినది ఏ వైద్య విధానంలో ? ఆధునిక వైద్య విధానంలో కాదా ? రికార్డు సమయంలో ఆ వైరస్ ను వేరు చేసి, దాని జన్యుపటాన్ని ఆవిష్కరించినది ఏ విధానంలో ? అది కూడా ఆధునిక వైద్యవిధానమే కదా ! ఆ వివాదాలలోకి పోకుండా తమ పరిధిలో ప్రజలకు ఏవిధంగా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడగలవో ఆమేరకు కృషి చేస్తున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ, అమానవీయంగా వ్యవహరిస్తున్న తీరు, ప్రభుత్వాలు దానిని నియంత్రించడంలో విఫలం కావడం - ఇదంతా వాస్తవం. ఐతే పనిచెయ్యని ఒక నాటు మందు కార్పొరేట్ దోపిడీకి సరైన పరిష్కారం అవుతుందా? కరోనా నుండి రక్షణ ఆశించే ప్రజలను ఈ తరహా వాదన మరింత ప్రమాదంలోకి నెట్టడం లేదా? కరోనా ముప్పు నుండి ప్రజలను ప్రపంచవ్యాప్తంగా కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న అల్లోపతి విధానం మీద ఈ దాడి ఎందుకు జరుగుతోంది? కరోనా మహమ్మారి రెండో విడత వస్తోందని తెలిసికూడా కావాలనే దానిని నిర్లక్ష్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టడంలోను, తమ రాజకీయ అధికారాన్ని ఎలాగైనా విస్తరింపజేసుకునే ప్రయత్నాలలోను మునిగిపోయింది బిజెపి. ఈ నిర్లక్ష్యం దేశ ప్రజలకు ప్రాణాంతకం అయింది. ప్రపంచం మొత్తానికే అవసరమైన వ్యాక్సిన్ ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉండిన మన దేశం ఈనాడు తన స్వంత ప్రజలలో కనీసం పది శాతానికి కూడా వ్యాక్సిన్ అందించలేకపోయింది. చివరకు ఆక్సిజన్ కూడా కరువైంది. ఇదంతా మోడీ ప్రభుత్వ వైఫల్యమేనని ప్రపంచం అంతా దుమ్మెత్తి పోస్తోంది. ఈ ఇరకాటం నుండి బైటపడడానికి సంఘపరివారం ప్రతివ్యూహం పన్నింది. దోషమంతా జాగ్రత్తలు పాటించని ప్రజలదేనని, కాకపోతే రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమని, ఇలా నిరాధారంగా ఎదురుదాడి చేసి తప్పించుకోజూస్తున్నది. మొదటి విడత కరోనా వచ్చినప్పుడు వ్యాధి ఏవిధంగా విస్తరిస్తోందో, అది సోకినదీ లేనిదీ ఏ విధంగా నిర్ధారించాలో ఆ పరీక్షలను ఆధునిక వైద్య విధానమే కదా ఆవిష్కరించింది? కరోనా నుండి మనలను రక్షించుకునే వ్యాక్సిన్ లను తయారు చేయడం పై ఏడాదిన్నర కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 రకాల వ్యాక్సిన్‌లను కనిపెట్టి ఉత్పత్తి స్థాయికి తెచ్చినది ఆధునిక వైద్య విధానమే కదా ?ప్రజలను తప్పుదోవ పట్టించి కొల్లగొట్టేది కార్పొరేట్ ఆస్పత్రుల నిర్వాహకులు. అంతే కాని ఆధునిక అల్లోపతి వైద్య విధానం కాదు. ఏ శాస్త్ర పరిశోధనా చేయకుండానే ఓ రాందేవ్ బాబా గాని, ఓ ఆనందయ్య గాని మాత్రమే ప్రకటించి తమ అవగాహనా రాహిత్యాన్ని బాహాటంగా ప్రకటించుకోగలరు! అందుకు భిన్నంగా తమ పరిమితులేమిటో స్పష్టంగా తెలుసును గనుకనే ఆయుష్ విభాగం అనవసర ఇదంతా చైనా కుట్ర అని, తబ్లిగి జమాత్ వల్లనే వ్యాపించింది అని చెప్పి అప్పటి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునే తప్పుడు ప్రచారానికి పాల్పడిన మోడీ పరివారం ఇప్పుడు అదే ప్రచార వ్యూహంతో వ్యవహరిస్తోంది. కాకపోతే కేంద్రం వైఫల్యం ఈసారి మరీ కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది. ఆక్సిజన్ సరఫరా, వ్యాక్సిన్ ల కొరత విషయంలో సుప్రీం కోర్టు కూడా మోడీ ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. వ్యాక్సిన్ బాధ్యత కేంద్రానిదేనని తేల్చింది. ఇటువంటి పరిస్థితుల్లో ఏకంగా అల్లోపతి వైద్యమే విఫలం అయిందన్న ప్రచారం చేస్తే ఇక వ్యాక్సిన్ ల గురించి చర్చ పక్కకు పోతుంది కదా. మన రాష్ట్రమే చూడండి. కరోనా ఉధృతి ఏమాత్రమూ తగ్గడం లేదు. ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అందరూ ఆనందయ్య నాటుమందు వెంటపడితే ఆ మేరకు ప్రభుత్వానికి ఒత్తిడి తగ్గినట్టేనని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు ఉంది. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే (కేరళ, జార?ండ్ మాదిరిగా) తన వైఫల్యం కూడా చర్చకు వస్తుందన్న భయంతోనే జగన్ ప్రభుత్వం కేంద్రంపై పల్లెత్తు మాట అనడం లేదు. అందుచేత ఇప్పుడు ఆనందయ్య నాటు మందు గురించి జరుగుతున్న చర్చ లక్ష్యం ప్రజల ఆరోగ్య సంరక్షణ కాదు. మోడీ ప్రభుత్వ ఘోర వైఫల్యం నుండి ప్రజల దృష్టిని అనవసర వివాదాల వైపు మళ్ళించడమే అసలు లక్ష్యం. తెలిసో తెలియకో అనేకులు ఈ విషయంలో పరోక్షంగా మోడీకి, కొంతమేరకు జగన్ కు తోడ్పడుతున్నారు. అలా తోడ్పడడంలో ప్రతిపక్షం కూడా ఉండడం వింతగా ఉంది కదా. ఒకవైపు ఆనందయ్య మందును సమర్థిస్తూ కార్పొరేట్ దోపిడీ గురించి కొందరు మాట్లాడుతున్నారు. కాని ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్రను, ప్రాణాలకు సైతం తెగించి ప్రజల ఆరోగ్య రక్షణకోసం కోవిడ్ పై పోరాడుతున్న వైద్యులను, ఇతర పారా మెడికల్ సిబ్బంది సేవలను, వారి ప్రాణ త్యాగాలను విస్మరిస్తున్నారు. ఎంత లోపభూయిష్టంగా ఉన్నా, గత మూడు దశాబ్దాల కాలంలో ఎంత నిర్లక్ష్యానికి గురైనా, ఇప్పటికీ అత్యధిక ప్రజానీకాన్ని కరోనా బారినుండి కాపాడుతున్నది ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మాత్రమే. దానితో పోల్చితే కార్పొరేట్ వైద్య వ్యవస్థ ఏపాటిది? ప్రభుత్వ వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషిని నాటుమందు సమర్థకుల వాదనలు చిన్నచూపు చూస్తున్నాయి. ఈ రెండో విడత కరోనా ఉధృతి సమయంలోనే ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం తమ ప్రాణాలను బలిచేసిన అల్లోపతి వైద్యులు (దాదాపు అందరూ ప్రభుత్వ ఆస్పత్రులలో పని చేసేవారే) దేశంలో దాదాపు 600 మంది ఉన్నారు. మన రాష్ట్రంలో సుమారు ముప్పుట మంది! వారి బలిదానం పట్ల కూడా ఇసుమంతైనా గౌరవం చూపకుండా ప్రభుత్వ వైద్య వ్యవస్థ పాత్రను చిన్న చూపు చూసి, అల్లోపతి వైద్యం అంటే కార్పొరేట్ వైద్యమే అన్నట్టు వాదించడం దుర్మార్గం కాదా? నా విధానాలను వ్యతిరేకించేవారంతా దేశభక్తి లేనివారు, దేశద్రోహులు, విదేశీ ఏజంట్లు అనే మోడీ పరివారం వాదనల వంటిది కాదా ఈ వాదన? ఆనందయ్య మందు పని చేస్తుందో లేదో తేల్చమంటే అలా అడిగేవారంతా కార్పొరేట్ ఆస్పత్రుల బ్రోకర్లు అని నిందించడమూ అటువంటి వాదనే. వారంతా ఇప్పుడు ఆనందయ్య మందు పని చెయ్యదన్న ఆయుష్ విభాగాన్ని ఏమంటారు? దానికి దేశం మొత్తం మీద సారథి మోడీ గారే కద! అసలు వాస్తవానికి కార్పొరేట్ వైద్య వ్యవస్థ దోపిడీకి కొమ్ములు తెచ్చిందెవరు? వ్యాక్సిన్ లను రాష్ట్ర ప్రభుత్వాలకు గాకుండా కార్పొరేట్ ఆస్పత్రులకు అమ్ముకోడానికి అనుమతులిచ్చింది మోడీ కాదా? ఆయన కన్నా పెద్ద కార్పొరేట్ సేవకులు ఎవరు? కరోనా సమయంలో కూడా ప్రజలపై భారం పెంచేవిధంగా పెట్రో ధరలను పెంచారే కాని కార్పొరేట్లకు సంపద దోచిపెట్టడం ఒక్కరోజైనా ఆపారా? ప్రధాన సమస్యల నుండి ప్రజల దృష్టిని పక్కకు మళ్ళించి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూనే తిరిగి ఎదుటివారిని దోషులుగా నిలబెట్టడమే ఆర్ఎస్ఎస్, సంఘపరివారం నీతి. కేంద్రం వ్యాక్సిన్ విధానం ఘోరంగా విఫలమైనప్పటికీ, రాష్ట్రాలనే దోషులుగా నిందిస్తున్నప్పటికీ, కేంద్రంపై నోరు విప్పకపోవడమే గాక, ఆనందయ్య నాటుమందు ఉదంతంలో సంఘపరివారం వ్యూహానికి తెలిసో తెలియకో తోడ్పడుతున్నది రాష్ట్రంలోని అధికార పార్టీ. దానికేమీ తీసిపోకుండా వ్యవహరించే తాపత్రయంలో ఉంది ప్రధాన ప్రతిపక్షం. ఈ రెండు పార్టీలనూ వాడుకునే పనిలో ఉంది రాష్ట్ర బిజెపి. జూలై-ఆగస్టులో మూడో విడత కోవిడ్ ఉధృతి తాకనుందని హెచ్చరికలు వస్తున్నాయి. ఈ విడత చిన్న పిల్లలకు సైతం ముప్పు ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నారు. కనీసం మన పిల్లలను కాపాడుకోవడం కోసమైనా కాస్త ఇంగితాన్ని, ఇంకాస్త మానవత్వాన్ని, శాస్త్ర విజ్ఞానం పట్ల కాస్తంత గౌరవాన్ని, అన్నింటికీ మించి ప్రజల ప్రాణాల పట్ల కనీస బాధ్యతను ప్రదర్శించాలని ఈ పెద్దలందరి నుంచీ ఆశించవచ్చా?

# ఇంటి వద్దకే ఆనందయ్య మందు..

నెల్లూరు జిల్లా కృష్ణపట్నానికి చెందిన ఆనందయ్య ఆయుర్వేద మందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జాతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ (సీసీఆర్ఏఎస్) కమిటీ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కంట్లో వేస్తున్న మందుకు తప్ప ఆనందయ్య ఇస్తున్న మిగతా మందులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కంట్లో వేసే డ్రాప్స్‌కు సంబంధించి పూర్తి నివేదిక రావాల్సి ఉందని ప్రభుత్వం తెలిపింది. అవి రావడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది. కె అనే మందును కమిటీ ముందు ప్రదర్శించనందున సీసీఆర్ఏఎస్ దీనికి నిరాకరించింది. ఆనందయ్య మందు వాడితే కరోనా తగ్గుతుందనడానికి నిర్ధారణలు లేవని నివేదికలు తేల్చాయి. ఈ మందు వాడినంత మాత్రాన మిగతా మందులు వాడకుండా ఉండొద్దని ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఆనందయ్య ఇచ్చే పి,ఎల్,ఎఫ్ మందులు వాడొచ్చని స్పష్టం చేసింది. కరోనా వైద్యం కోసం అనేక కష్టాలు పడుతున్న సగటు మనిషి కరోనా తగ్గించే వైద్యం ఉచితంగా కృష్ణపట్నం ఆనందయ్య రూపంలో దొరికేసరికి అందరూ కృష్ణపట్నం వైపు ఆశగా వెళ్ళారు. పలువురు వాడటం మాకు బాగయ్యిందని చెప్పడంతో పెద్ద ఎత్తున ప్రజలు తండోపతండాలుగా వెళ్ళడం జరిగింది. అక్కడ అందరికీ మందులు ఇవ్వలేని స్థితి, శాంతి భద్రతల సమస్యలు, కోవిడ్ నిబంధనలు అమలు కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రాథమిక విచారణ జరిపింది. అంతేగాక కృష్ణపట్నం ఆనందయ్య కరోనా మందు తయారీ మరియు పంపిణీ కార్యక్రమ విచారణ కొరకు ఐసీఎంఆర్ బృందాన్ని యుద్ధ ప్రాతిపదికన కృష్ణపట్నం పంపింది. కోవిడ్ వ్యాధితో బాధపడుతూ సరైన వైద్యం అందక, ఆసుపత్రులలో వైద్యం కొరకు మంచాలు దొరకక, మంచం దొరికినా ఆక్సిజన్ అందుబాటు కాక, కార్పొరేట్ ఆసుపత్రుల బిల్లులు భరించలేక, ప్రభుత్వ ఆసుపత్రులు సరిపోక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఈ సందర్భంలో కృష్ణపట్నం ఆనందయ్య నాటు మందు కొరకు ప్రజలు తండోపతండాలుగా పరుగులు తీసారు. ఈ నాటు మందు వాడి అనేక మంది వెంటనే తీవ్రమైన స్థితిలో నుంచి కూడా రెండు నిమిషాల్లో కోరుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి వేలాది మంది కృష్ణపట్నం వెళ్ళారు. కరోనా నివారణకు లాక్డౌన్ విధించుకుని జాగ్రత్తలు తీసుకుంటున్న ఈ తరుణంలో కరోనా వైద్యం కోసం వచ్చిన వ్యాధిగ్రస్తులు మరియు నివారణ కొరకు వచ్చిన సాధారణ ప్రజలు గుంపులు గుంపులుగా చేరడంతో కృష్ణ పట్నం నందు కరోనా కేసులు నమోదయ్యాయి. అంతేగాక మందులు పంపిణీ చేస్తున్న ఆనందయ్య బృందంలో కూడా కరోనా కేసులు నమోదయ్యాయని సమాచారం. ప్రభుత్వం అనుమతులు పొందిన నేపథ్యంలో మళ్లీ అదే స్థాయిలో జనాలు ఆనందయ్య మందు కోసం పరుగులు తీస్తే దాన్ని నియంత్రించడం ప్రభుత్వానికి కష్టంతో కూడుకున్న పని. ఇప్పటికే కృష్ణ పట్నం స్థానిక ప్రజల్లో బయటి నుంచి వస్తున్న వారి నుంచి తమకు కరోనా ఎక్కడ సోకుతుందనని భయాందోళనలకు గురవుతున్నారు. సోషల్ డిస్టాన్స్ పాటించడం మందులు పంపిణీ చేయాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని, కొవిడ్ రోగులు మందులు కోసం రాకూడదని, కోవిడ్ వ్యాధి లేని వారి బంధువులు, మిత్రులు, సన్నిహితులు ద్వారా మాత్రమే ఆనందయ్య మందులు తెప్పించుకుని వాడుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. జూన్ 7 వ తేది నుండి ఆనందయ్య మందు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేగాక నెల్లూరు జిల్లాకి చెందిన స్థానికులు మాత్రమే కృష్ణపట్నం మందు తీసుకోవడానికి రావాలని మిగతా వారు ప్రస్తుతం రావద్దని, రద్దీ పెరిగితే నియంత్రించడం కష్టంతో కూడుకున్న పని కావడంతో కృష్ణపట్నం పోయె మార్గాలన్నింటిలో పోలీసులను మోహరించినారు, అడుగడుగునా ఇతరులు ఎవరూ కృష్ణపట్నం చేరకుండా వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం కరోనా కేసుల సంఖ్య క్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా తగ్గుముఖం పట్టడం జరుగుతున్న సందర్భంలో గతంలో మాదిరిగా ఆనందయ్య మందుకు అదే డిమాండ్ ఉంటుందా? లేదా తగ్గుతుందా అన్న విషయం తేలడం లేదు. ఈ నేపథ్యంలో ఉచితంగా దొరుకుతున్న ఆనందయ్య కరోనా మందు కోసం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలయిన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చినవారు ఉండటంతో ఈ మందులు అందరికీ అందుబాటులో ఇంటివద్దకే వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. దీన్ని నెల్లూరుకు చెందిన శ్రేశ్రిత టెక్నాలజీస్ వారు ఆన్లైన్ నందు ఆర్డర్ చేస్తే ఇంటికే పంపేవిధంగా వెబ్సైట్ రూపొందించారు. ఆనందయ్య మందు కోసం దూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి వస్తున్న వారిని గమనించి వారికి ఇంటికే చేరిస్తే బాగుంటుందని దీని వలన ప్రతీ ఒక్కరికీ మందు చేరుతుందని ఈ ఏర్పాట్లు చేశారు. ఈ మందు ఇంటివద్దకే తెప్పించుకొని వాడాలనుకునేవారు చిల్ డీల్ డాట్ ఇన్ అనే వెబ్సైట్ నందు ఆర్డర్ చేసి ఇంటి వద్దకే తెప్పుంచుకోవచ్చు. ఈ మందు నామ మాత్రపు రుసుముతో తక్కువ ధరలో



దొరుకుతున్నది, డెలివరీ టైంలో షిప్పింగ్ చార్జెస్ చెల్లించ వలసి ఉంటుందని వెబ్సైట్ రూపొందించిన వారు చెబుతున్నారు.

**- వాసిలి సురేష్**
**9494615360**





# అభ్యుదయ కళా సేవాసమితి ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:పాట అనే పదానికి ప్రాణప్రతిష్ట చేసి పాటనే ఊపిరిగా తన జీవన ప్రయాణం గా సాగించి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు తెలుగు సినీ సంగీత ప్రపంచంలో మధుర గాయకుడిగా మకుటం లేని మహారాజుగా పరిపాలించి దాదాపు 40 వేల పాటలకు పైగా పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తన పేరు నమోదు చేసుకొని ఎందరో వర్ధమాన గాయకులను ప్రోత్సహించి ఎన్నో అవార్డులను రివార్డులను కైవసం చేసుకుని విశ్వవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానుల్ని తన సొంతం చేసుకున్న టువంటి బహు కంఠస్వరం గానగంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారి అమృత గానం అజరామరమైన దని పాట ఉన్నంత కాలం సంగీత ప్రియుల హృదయాలలో వారు చిరస్థాయిగా నిలిచి ఉంటారని సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీ అందెఆనందరావుఉద్ఘాటించారు 04 06 2021 నాడు స్వర్గీయ బాలుగారి 75 వ జయంతి సందర్భంగా అభ్యుదయ కళా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మరియు కవి సినీ గీత రచయిత గాయకుడు సమాజ సేవకుడు మద్దెల శివ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన పేదవారికి అన్నదాన కార్యక్రమం లో శ్రీ ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు అధ్యక్షత వహించిన మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తాము స్వర్గీయ బాలు గారి పాటలు వింటూ పెరిగా మని బాలు గారు అద్భుతమైన గాయకుడే కాకుండా ఏ నటుడికి పాడిన ఆ గాత్రంలో అనుకరించి ప్రాణప్రతిష్ట చేసి జీవం పోసిన ఏకైక బహు కంఠస్వ రగానగంధర్వుడు అని ప్రశంసించారు గాయకుడు గానే కాకుండా సంగీత దర్శకుడిగా నిర్మాతగా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా నటుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి గా 7 జాతీయ అవార్డులు 25 రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డులు పదికి పైగా ఫిలింఫేర్ అవార్డులు పొందడమే గాక పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా ఎందరో చిన్నారి వర్ధమాన గాయకులను ప్రోత్సహించి నిలబెట్టినారు అని అభినందించారు 2018 సంవత్సరంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బాలు గారి చేతుల మీదుగా అవార్డును పొందడం 2008 సంవత్సరంలో ఖమ్మంలో బాలు గారు నిర్వహించిన మా టీవీ వారి పాడాలని ఉంది కార్యక్రమంలో బాలు గారు స్వయంగా నా గురించి సభికుల మధ్య ప్రశంసించి కరతాళధ్వనులతో అభినందించడం నా పూర్వజన్మ సుకృతం అని మద్దెల ఆనందం వ్యక్తపరిచారు అంతేకాకుండా బాలు గారి ద్వారా స్వయంగా ప్రత్యేక అభినందనలు పొందిన సింగర్ ఆఫ్ సింగరేణి మరియు అపర బాలుఅ ల్లి శంకర్ మన ప్రాంతం వాడు కావడం మనకు ఎంతో గర్వకారణమని మద్దెల అభివర్ణించారు తొలుత అతిథులందరూ స్వర్గీయ బాలు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారులి అల్లి శంకర్ మరియు మద్దెల శివకుమార్ లు స్వర్గీయ బాలు గారి పాటలు పాడి అలరించారు. అనంతరం దాదాపు 100 మంది పేదవారికి అన్నదానం చేసి మంచి నీటిని మజ్జిగ ప్యాకెట్లను కూడా అందించారులి ఈ కార్యక్రమంలో జీఎం శ్రీ ఆనందరావు మద్దెల శివ కుమార్ లతోపాటు సంఘ ప్రధాన కార్యదర్శి సింగర్ ఆఫ్ సింగరేణి అపర బాలు అల్లి శంకర్ ఉపాధ్యక్షులు సినీ నటులుటి ధనరాజ్ కార్యదర్శి మూడు బాలు సౌండ్ ఇంజనీర్ మరియు దర్శకులు సుభాకర్ సంఘ సలహాదారులు మంద హనుమంతు కోలపూడిలి లిధర్మరాజు పొన్నెకంటి సంజీవ రాజు అంతోటి పాల్ మహిళా నాయకురాలు నక్క సృజన కృపా వేణి మరియు సభ్యులు ప్రిన్సిపాల్ దేవీలాల్ సమాజ సేవకులు గుమలాపురంలి లిసత్యనారాయణ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి వేడుకలు



మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ మధిర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు దొడ్డ మురళీకృష్ణ మరియు అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ హనుమత్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి నివారణార్థం ప్రజలు ఎల్లవేళల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పంచామృత అభిషేకము , సహస్రనామ ఆకు పూజలు ప్రత్యేక విశేష పూజా , మంగళ హారతి నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దొడ్డ మురళీకృష్ణ కమిటీ సభ్యులు ఆలయ పూజారులు తదితరులు కోవిడ్ నిబంధనలను అనుసరించి పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేనీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బోడ మనోహర్ నంద

**జగిత్యాల జిల్లా ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక, స్నేహ టీవీ మరియు మాస్టర్ కీ టీవీ జర్నలిస్టులు**

జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారులు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెట్ పల్లి మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్క సురేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించటంతో శుక్రవారం రోజు చెన్నూర్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ను వారి స్వగృహం రేగుంటలో ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మరియు బ్యూరో చీఫ్ బోడ మనోహర్ నంద, కోరుట్ల మండల రిపోర్టర్ ఇంద్రాల హరీష్, మల్లాపూర్ మండల రిపోర్టర్ వట్టిమల్ల వెంకట స్వామి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బాల్క సురేష్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కరోనా వ్యాక్సిన్ అందరికీ అందేలా చర్యలు చేపడుతున్నాం



మేడిపల్లి జూన్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా వ్యాక్సిన్ను అందరికీ అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని, ఈ విషయంలో విడతల వారీగా అందరికీ వ్యాక్సిన్ అందచేస్తామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మల్కాజిగిరిలోని వినాయకనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సదర్భంగా కరోనా వ్యాక్సినేషన్ ప్రజలకు ఎలా అందచేస్తున్నారు, వ్యాక్సినేషన్ వేస్తున్న తీరు, ఎంత మంది సిబ్బంది వచ్చారన్న వివరాలను కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కలెక్టర్ శ్వేతా మహంతి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మేరకు జిల్లాలోని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీ)లతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు అందుబాటులో ఉన్న చోట్ల వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇప్పటికి ఇంకా వ్యాక్సిన్ తీసుకోని వారు తమకు దగ్గరలో అందుబాటులో ఉన్న కేంద్రాలకు వెళ్ళి వ్యాక్సిన్ను తీసుకోవాలని కోరారు. అలాగే కరోనా వ్యాక్సిన్ కేంద్రాల్లో టీకాలు ఎలా వేస్తున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వ్యాక్సినేషన్ సిబ్బంది తీరు ఎలా ఉంది అనే వివరాలను టీకాలు తీసుకునేందుకు వచ్చిన వారిని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని పేర్కొన్నారు. దీంతో పాటు ఆయా వ్యాక్సినేషన్ సెంటర్ల వద్ద టీకాలు ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లు, కేంద్రాల వద్ద వసతులు ఇప్పటి వరకు ఎంత మందిని టీకాలు ఇచ్చేందుకు గుర్తించారు,ఎంత మందికి టీకాలు ఇచ్చారు అనే వివరాలను అక్కడ ఉన్న వైద్యాధికారులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ఈ విషయంలో వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని మొదటి డోసుగా కరోనా టీకా ఇచ్చిన తర్వాత రెండో డోసు ఎప్పుడు ఇస్తారనే వివరాలను వారికి తెలియజేయాల్సిందిగా కలెక్టర్ శ్వేతా మహంతి వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు,ఉప్పల్ తహశీల్దార్ గౌతమ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సౌందర్యలత, వైద్య సిబ్బంది ప్రకాష్, నగేష్ తదితరులు ఉన్నారు.

## భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని చిలుకూరు గ్రామం లోని రావెళ్ల ఝాన్సీ సత్యనారాయణ . సీఎం సహాయ నిధి నుండి ఆర్దిక సహాయం అందించాలని కోరుతూ. లిమధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కలి ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క గారి సిఫార్సు మేరకు వారికి సీఎం సహాయ నిధి నుండి 18000, రూపాయల చెక్కు మంజూరు అయినది. కాగా అట్టి చెక్కు ను చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దా రా బాలరాజు చేతుల మీదుగా అందించటం జరిగింది,లబ్దిదారులకు వివరాలు రావెళ్ల ఝాన్సీ సత్యనారాయణకు 18000 వారికిఅందించటం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, నిడమనూరు వంశీ , మురళి, పాల్గొన్నారు.

## శ్రీ శివమార్కండేయ కోటి నవదుర్గ ఆలయ కమిటీ బాధ్యతల స్వీకరణ



కోరుట్ల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయానికి జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ రుద్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మశాలి ఎన్నికల కమిటీ నూతన కార్యవర్గాన్ని నియామకం చేయగా శుక్రవారం రోజున ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు.ఆలయ అధ్యక్షులుగా గుడ్ల మనోహర్, ఉపాధ్యక్షులుగా కటుకం రవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వాసాల గణేష్, సహాయ కార్యదర్శులుగా బండి సురేష్, శ్రీ గోసికొండ కుమార స్వామి, డైరెక్టర్లుగా కటుకం నారాయణ , ముల్క రాజేశం , మాసం శంకర్, అందె రాజ్ కుమార్, పిన్నంశెట్టి శ్రీనివాస్ ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు గుడ్ల మనోహర్ మాట్లాడుతూ కులబాంధవులు తమకు అప్పగించిన బాధ్యతలు నిర్విఘ్నంగా కొనసాగిస్తామని, ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూనే, నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకపోతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మధు, మున్సిపల్ కౌన్సిలర్ , ఎంబేరి నాగ భూషణం, రాష్ట్ర చేనేత విభాగం నాయకులు సదుబత్తుల హరిప్రసాద్, ముల్క ప్రసాద్, పద్మశాలి వయో వృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి గంగాధర్, కటుకం గణేష్ , గుండేటి ప్రసాద్, ఆలయ పురోహితులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాళీపట్న రామారావు (కారా) మృతికి సంతాపం...



జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): కథల మాస్టారుగా సాహితీ ప్రపంచంలో పిలువబడే శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రముఖ కథకుడు కాళీపట్నం రామారావు మృతికి సంతాపం ప్రకటించారు. జగిత్యాల జిల్లాకు చెందిన కథకుడు కె.వి నరేందర్ (యజ్ఞం) కథ ఆయన రాసిన కథల్లో గొప్పకథ.. కథల మీద ప్రేమతో ఇంటినే గ్రంథాలయంగా మార్చి కొన్ని వేల కథల్ని సేకరించి పరిశోధనలు చేస్తున్న పలువురు విద్యార్థులకు తన ఇంటిని కథా నిలయంగా మార్చిన ధన్యజీవి కాళీపట్నం రామారావు తెలంగాణ ప్రపంచ తెలుగు మహాసభల్లో తన పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొనడం ఒక మరపురాని జ్ఞాపకంగా తన కథలు ఫోటో కథా నిలయంలో పెట్టడానికి ఆయన పలుమార్లు తనకు ఉత్తరాలు రాసేవారని నరేందర్ అనేవారు. పదిలోపు కథలు రాసి జాతీయ అంతర్జాతీయ కథా జగత్తుగా ఒక వేగు చుక్కలా ఆయన వెలిగిపోయాడని నరేందర్ కొనియాడారు. ఆయన మృతి తెలుగు సాహిత్యానికి తీరనిలోటని నరేందర్ పేర్కొన్నారు.

## పోలీసుల రక్షణ మన అందరి బాధ్యత

**– కమిషనర్ కి పెన్ స్ప్రే శానిటీజర్ ల అందజేత**
**– సామ్రాట్ అశోక చారిటబుల్ ట్రస్ట్**



అమీర్ పేట్ జోన్ (ప్రజాపాలన ప్రతినిధి ) :కోవిడ్ మహమ్మారి తో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న ప్రస్తుత పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తున్న పోలీసులను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని సామ్రాట్ అశోక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ సజ్జనార్ ను కలిసి పెన్ స్ప్రే శానిటైజర్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సోమాజిగూడలోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలు లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కరోనా సోకిన ఎందరో పోలీసులు మరణించడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సమయంలో పోలీసులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లికార్జున్, ధర్మేంద్ర పూజారి, గడ్డం శ్రీనివాస్, డాక్టర్ అరుణ్ జై, బస్వరాజ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సోదరుని పెళ్లికి హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్




జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి ): జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ సోదరుడైన వెంకటేష్ సుమంగలి గార్డెన్ లో ఏర్పాటు చేసిన వివాహ వేడుక కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బీజేపీ నాయకులు



జగిత్యాల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల్ హన్మాజీపేట ఐకెపి సెంటరును జిల్లా బిజెపి అధికార ప్రతినిధి భూమి రమణ మండల నాయకులు సందర్శించారు. రమణ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసి 2 నెలలు అవుతున్న కేసీఆర్ ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలులో పూర్తిస్థాయిలో విఫలమైనదని ఆరోపించారు. వర్షకాలం సమీపిస్తున్న కూడ కోనుగోలు ప్రక్రియ పూర్తి కాకపోవడం ప్రభుత్వం చేతకానితనమేనని ఇప్పటికే అకాల వర్షం కారణంగా వరిదాన్యం తడిసిపోయిందని అన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున తడిసిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేయాలని తూకం అయిన బస్తాలను రైస్ మిల్లర్లకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన మాని వరిదాన్యం కోనుగోలు చేసి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వనికి సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్నే నరసింహారెడ్డి బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బొడ్డు మహేశ్ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారునికి ఆర్థికంగా చేయూత



కోరుట్ల, జూన్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం చిన్నమేట్ పల్లి గ్రామానికి చెందిన అబ్బోల్ల జశ్వంత్ జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు,నేపాల్ లో జరిగే పోటీలకి వెళ్ళడానికి ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న జశ్వంత్ కి కోరుట్ల జెడ్పీటీసీ దారిషెట్టి లావణ్య రాజేష్ రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. జశ్వంత్ ఇంకా ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకొని కోరుట్ల మండల పేరును జాతీయ స్థాయిలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ దారిషెట్టి రాజేష్ ఎంపిటిసి, మాదాపూర్ ఉప సర్పంచ్ ,ప్యాక్స్ చైర్మన్ లు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా



మధిర,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంమధిరలో జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణామధిరలో అధికారుల అండదండలతో పెట్రేగుతున్న ఇసుక మాఫియా అని వెల్లువెత్తుతున్న ఆరోపణలు అధికారులకు సమాచారం ఇచ్చిన చర్యలు శూన్యంఇసుక మాఫియాకు అండదండలు ఇస్తున్నది ఎవరు సామాన్యుడికి వర్తించే నిబంధనలు మాఫియాకు వర్తించవా సంబంధిత కార్యాలయాల్లోనే తిష్టవేసిన ఇసుక మాఫియా కు చెందిన వ్యక్తులులాక్ డౌన్లో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ఇసుక బకాసురుల కు కాసులు కురిపిస్తున్న లాక్ డౌన్ జోరుగా సాగుతున్న మధిరలో ఇసుక దందా బుచ్చిరెడ్డిపాలెం, రాయపట్నం, చిలుకూరు అన్నిరేవుల నుండి ఇసుక మాఫియా ఇసుక మాఫియాకు అంతం ఎప్పుడు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజల వాదోపవాదనలుఅధికారులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చినా కూడా పట్టించుకోని అధికారులు అంటున్న గ్రామ ప్రజలు అసలు ఏం జరుగుతుందని ప్రశ్న ఈ మాఫియా ఆగకపోతే ట్రాక్టర్ ఓనర్స్ దగ్గర్నుంచి మరియు క్రింది స్థాయి అధికారి నుండి పై అధికారి వరకు ముడుపులు ముడుతున్నాయని ఆరోపణలు ఈ ఇసుకను వేల రూపాయలకి అమ్ముకుంటున్న దళారీలుపదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి %జూతీశీఎశ్రీఅవ% తో లోడ్ చేస్తున్న కూడా పట్టించుకోని అధికారులు ఇసుక ర్యాంపులు నుండి రవాణా చేస్తున్న పట్టించుకోని అధికారులురాత్రి బుచ్చిరెడ్డిపాలెం నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్ లలో ఇసుకను తరలిస్తున్న వైనంసామాన్యుడి ఇల్లు కట్టుకోవాలంటే కూపన్ కావాలి అంటారు.మరి ఇసుక దందా ఎలా జరుగుతుంది.ఇంత దందా జరుగుతున్నా కూడా పట్టించుకునే నాధుడే లేడుఇప్పటికైనా అధికారులు గమనించి ఈ ఇసుక దందా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్న ప్రజలు సామాన్యుడికి ఇల్లు కట్టుకోవడానికి అందుబాటులో ధర ఉండేవిధంగా చూడాలని కోరుతున్న ప్రజలు



## కరోనా బాధితులకు అండగా కాంగ్రెస్

### సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క తూమాటి సేవలు అభినందనీయం

మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ మధిరమధిర:- కరోనా బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పనిచేస్తుందని, సీఎల్పీ లీడర్ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం మధిర ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న కరోనా బాధితులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కరోనా వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు అన్నారు.కరోనా బాధితులకు నేటి నుంచి అల్పాహారం అందించడం అనేది అభినందనీయం అని తూమాటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చావా వేణు,కోనా ధని కుమార్ పారుపల్లి విజయ్ దారా బాలరాజు కర్నాటి రామారావు షేక్ జహంగీర్, కోరం పల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో కరొనా పేషెంట్లకు భోజనం పంపిణీ

మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీఈ రోజు దాత మువ్వా దుర్గా ప్రసాద్ సుబాబుల్ వ్యాపారి .కమ్మ సేవా సమితి నేతలు గడ్డం శ్రీనివాసరావు, మల్లాది వాసు, చెరుకూరు నాగార్జున ఆధ్వర్యంలో సేవా సమితి వాలెంటీర్లు మధిర ప్రభుత్వ హాస్పిటల్ లోని కొవిడ్ సెంటర్ లో వున్న రోగులకు, అలాగే మధిర పట్టణంలో ని పలు వార్డుల్లో గల కరొన భాధితులకు 120 బోజన ప్యాకెట్ లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రంము లో సేవా సమితి నాయకులు మెడ వెంకటేశ్వరావు, చలసాని సుబ్బారావు,నరమనేని అనీల్, కర్నాటీ అశోక్, మాదాల రామారావు, దొండపాటి కృష్ణ మూర్తి, వనమా వెంకట్, తిరుమల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి:భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్

మంచిర్యాల జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాకాధికారి కార్యాలయంకు పలు సమస్యల పై వినతిపత్రం ఇచ్చుటకు శుక్రవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, సమయం ఉదయం 10: 45 గంటలు అవుతున్న అధికారులు ఎవరు లేకపోవడంతో కార్యాలయ గోడ కు వినతిపత్రం అంట్టించడం జరిగింది.జిల్లా కేంద్రంలో గత సంవత్సరం కార్పొరేట్ విద్యా సంస్థ అయిన నారాయణ పాఠశాల ఏర్పడింది. ఈ పాఠశాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా గత సంవత్సరం నుండి నడుస్తుంది. ఆన్లైన్ క్లాసులు పేరుతో ఫిజులు వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.ఒకవైపు కరోణ వచ్చి ప్రపంచమంతా అతలాకుతలం అయింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి పనులు,ఉపాధి లేక ఆర్థిక సంక్షోభంలో పడిపోయారు.మరోవైపు




ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో డబ్బులు వసూలుచేస్తున్నారు.గత విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల నుంచి ప్రతి నెల ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని చెప్పినప్పటికీ, జీవో నెంబర్ 46 ను అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కాని జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఇష్టనుసారంగా వ్యవహారుస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల పై ఒత్తిడి తీసుకోచ్చి ఫిజులు వసూల్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఫీజుల పేరుతో విద్యార్థులను నిత్యం వేధిస్తూ, ఒక సంవత్సరం ఫీజులు మొత్తం చెల్లించలని లేనియేడల మాకు అనుబందంగా ఉన్న కళాశాలలో చేరాలని లేకపోతే మి సర్టిఫికెట్స్ మీకు ఇవ్వమని అప్పటిదాకా పాఠశాలకు రావద్దంటూ విద్యార్థులను భయ బ్రాంతులకు గురి చేస్తు,ఒక సంవత్సరం ఫీజు కట్టాలని విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి ,విద్యార్థులను వేధిస్తున్న పాఠశాలల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతమని మంచిర్యాల జిల్లా కమిటీ ప్రభుత్వంను హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## మధిర రెస్క్యూ టీంను వరించిన తెలంగాణ మణి రత్న అవార్డు

మధిర జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీమానవ సేవే మాధవ సేవ అంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న.. మధిర రెస్క్యూ టీం కు. వాల్మీకి ఫౌండేషన్ సావిత్రిబాయ్ పూలే ఫౌండేషన్



వారి ఆధ్వర్యంలో. తెలంగాణ మణి రత్నఅవార్డు ను. ఈ రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు క్రీడలు. యువజన పర్యాటక శాఖ సాంస్కృతిక శాఖ మంత్రి. శ్రీనివాస్ గౌడ్ గారి చేతులమీదుగా ..మధిర రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ నిస్సిహరినీ కు అందజేయడం జరిగింది.కరోనా మహమ్మారి వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ.. కష్టాలలో ఉన్న వారి కన్నీళ్లు తుడుస్తూ.. అనేక మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ.. ఎంతోమంది ఆకలి తీరుస్తున్న మధిర రెస్క్యూ టీం కు ఈ అవార్డు రావడం పట్ల పట్టణ ప్రముఖులు పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు .

## కరోనా కట్టడికి ప్రజలందరూ సహకరించాలి:కార్పొరేటర్ యుగేంధర్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా కట్టడికి ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కరోనా వైరస్ వ్యాప్తి రెండోదశలో విజృంభిస్తున్న నేపథ్యంలో డివిజన్లో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా కార్పొరేటర్ యుగేంధర్ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటిస్తూ, కరోనా పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | - | పరిగి | - | 966410714 |
| సి.మోహన్ | - | క్యాతనపల్లి | - | 9849720940 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492417684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9581872881 |
| జె.రాంబాబు | - | అశ్వరరావుపేట | - | 9505678245 |
| బి.శ్రీకాంత్ | - | భద్రాచలం | - | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | - | సుజాతనగర్ | - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | - | మధిర రూరల్ | - | 7793953443 |
| కె.సత్యం | - | పటాన్‌చెరు | - | 9866500289 |


## డ్రైనేజ్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి:మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజ్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్లోని 2వ డివిజన్ సుదర్శన్ నగర్ కాలనీలో



మున్సిపల్ జెనరల్ ఫండ్ అంచనా రూ 8.50లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు మరియు 5వ డివిజన్ పర్వతాపూర్ రాంనగర్ కాలనీలో మున్సిపల్ జెనరల్ ఫండ్ అంచనా రూ 5.00లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు కేతావత్ సుభాష్ నాయక్, బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ తో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ శ్రీనివాస్, నాయకులు బొడిగే కృష్ణా గౌడ్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి ప్రోటైమ్ చైర్మన్ నియమితులైన భూపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చేరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రోటైం చైర్మన్ గా నియమితులైన మెదక్ శాసనమండలి సభ్యులు వెన్నవరం భూపాల్ రెడ్డి కి పటాన్చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలి చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి గంగుల సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న మారేడు మొక్కలు నాటిన కోప్ స్వచ్ఛంద సంస్థ

కూకట్పల్లి, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు కేపీహెచ్బీ కాలనీ మూడవ ఫేసు రమ్య గ్రౌండ్ ముందు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిన్న మారేడు మొక్కలు నాటినారు. కోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యు శివప్రసాద్



మాట్లాడుతూ చిన్న మారేడు మొక్కలు బహు అరుదైన మొక్కలని, ఈ మారేడు మొక్కల గాలి వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని, అంతేకాక శివునికి పూజలు అభిషేకాలు చేస్తారని, మారేడు మొక్క డయాబెటిస్ వారికి బాగా ఉపయోగపడుతుందని, వైరస్ ను కూడా తరిమివేసే గుణము కలిగిన మొక్క మారేడు మొక్క అని, నెల్లూరు ఆనందయ్య తయారుచేసే మందులో కూడా మారేడు ఆకులను వాడతారని, ఇలాంటి మొక్కలు జూన్ మాసంలో 500 మొక్కలు నాటడానికి ప్రయత్నం చేస్తున్నామని, ఇప్పటివరకు కేపీహెచ్బీ కాలనీలో గత రెండు సంవత్సరాల నుంచి కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 350 మారేడు మొక్కలు నాటామని, 2022 నాటికి 1,000 ముక్కలు వరకు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమములో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, పిడికిటి గోపాల్ చౌదరి, ఏనూతుల మహేష్, వీరస్వామి, దొరబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# మత స్వాతంత్ర్యపు హక్కు

## బిసి నోట్‌బుక్



**ఆర్టికల్ 24: కర్మాగారాలలో చిన్న పిల్లలచేత పనిచేయించడం, ఫ్యాక్టరీల్లో నియామకం, నిషేధం**

14 సంవత్సరాల వయసు నిండని పసివారిని కర్మాగారాలలో, భూగర్భాలలో ప్రమాదకరమైన పనులలో నియమించరాదు.

ఆర్టికల్ 24 ద్వారా 14 ఏళ్ళలోపు పిల్లలను ఫ్యాక్టరీలలో ఇతరత్రా పని చేయించడాన్ని నిషేధిస్తుంది. కర్మాగారాలలో పసివారి నియామకం, నిషేధం 14 సంవత్సరాల వయసు నిండని పసివారిని కర్మాగారాలలో, భూగర్భాలలో యందు, ప్రమాదకరమైన పనులలో నియమించరాదు.

**వివరణ:**

కుల వృత్తుల్లో, కుటుంబ పరిశ్రమల్లో చిన్నపిల్లలు కూడా పనిచేస్తుంటారు. పరిశ్రమల్లో కూడా పిల్లల చేత తక్కువ కూలీతో పని చేయిస్తుంటారు. వీటన్నింటిని 24వ ఆర్టికల్ నిషేధిస్తుంది. 14 యేళ్ల వరకు తప్పనిసరిగా విద్యను అందించాలి. విద్యా హక్కును రాజ్యాంగ బద్ధం చేసి 2005లో రాజ్యాంగ సవరణలో చేర్చడం జరిగింది. అయినప్పటికి దేశంలో 60 శాతం అక్షరాస్యులు ఉన్నారంటే మిగతా 40 శాతం చదువుకోలేక బాల కార్మికులుగా జీవితాన్ని ప్రారంభించారని అర్థం చేసుకోవచ్చు. నేటి అవగాహన రీత్యా చూసినట్లైతే కనీసం 15 సంవత్సరాల పాటు ఉచితంగా రెసిడెన్షియల్ విద్యను అందించినపుడే బడుగు, బలహీన వర్గాలు, అనాధలు అందరితో పాటు సమానంగా చదువుకుని ఎదిగే అవకాశాలు ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికి ఇవి ప్రవేశ పరీక్ష ఆధారంగా ప్రవేశాలు కల్పించడం వల్ల అత్యంత వెనుకబడిన వారు, ఐదవ తరగతి వరకు నాణ్యమైన విద్య పొందలేని వారు ఈ ప్రవేశాలను అందుకోలేకపోతున్నారు. అంగన్‌వాడీ స్కూల్లు, మొదలైనవి ఆర్టికల్ 23, ఆర్టికల్ 24 మార్గదర్శకాలను అనుసరించి, మాతాశిషు సంరక్షణ అనుసరించి ఏర్పాటు చేయబడుతున్నాయి.

**ఆర్టికల్ 25: మత స్వాతంత్ర్యపు హక్కు**

**ఆర్టికల్ 25: ద్వారా ఉపాధి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ.**

1) Subject to public order, morality and health and to the other provisions of this Part, all persons are equally entitled and freedom of conscience and the right freely to profess, practise and propagate religion.

**మనసారా నమ్మే విశ్వాసాలకు, మత ప్రచారాలకు స్వాతంత్ర్యం.**

1) భారతదేశంలోని ప్రజలందరూ తమకు ఇష్టమైన (మత) విశ్వాసాలను కలిగి ఉండవచ్చు. ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు. ఆచరించవచ్చు. ప్రచారం చేసుకోవచ్చు. ఈ హక్కు అందరికీ సమానంగా ఉంటుంది. అయితే ఈ హక్కు, ఈ విభాగంలోని ప్రజా సంక్షేమం, ఆరోగ్యకరమైన నైతికత మొదలైన నిబంధనలకు లోబడి ఉంటుంది.

2) ఈ ఆర్టికల్‌లో ఏమి పేర్కొనబడినప్పటికి, ఈ క్రింది అంశాలకు సంబంధించి శాసనాలను రూపొందిచు అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అదేవిధంగా, ఈ క్రింది అంశాలకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న శాసనాలను కూడా ఈ ఆర్టికల్ ప్రభావితం చేయదు.

ఎ) మత సంబంధమైన కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్న ఆర్థిక, రాజకీయ లేక ఇతర సంక్షేమ కలాపాలను నియంత్రించుట లేక పరిమితు లను విధించుట.

బి) పబ్లిక్ స్వభావము కలిగిన హిందూ మత సంస్థలలో హిందువులలోని అన్ని తరగతులు, వర్గాలవారికి ప్రవేశం కల్పించుట, లేక హిందూ మత సంస్థల సంస్కరణ, సామాజిక సంక్షేమం.

**వివరణ1:** కృపాణాలను ధరించుట, తమతో తీసుకొని పోవుట సిక్కు మత సాంప్రదాయంలో భాగంగా పరిగణింపబడుతుంది.

**వివరణ2:** క్లాజు (2) సబ్ క్లాజు (బి)కి సంబంధించి సిక్కులు, జైనులు, బౌద్ధులకు కూడా హిందువు అనే పదం వర్తిస్తుంది. (అనగా వారంతా హిందువులుగానే పరిగణింపబడతారని భావం) హిందూ మత సంస్థలు అనే పదాన్ని కూడా అదేవిధంగా అన్వయించుకోవలెను.

**ఆర్టికల్ 26: మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే హక్కు**

**ఆర్టికల్ 27: మత ప్రచారం కోసం విధించే పన్నులు ఇతరులు బాధించకూడదు.**

**ఆర్టికల్ 28: విద్యాసంస్థల్లో మతపరమైన బోధనలు, పూజల్లో నిర్బంధం ఉండకూడదు.**

విద్యాలయాల్లో మతబోధన పనికిరాదు. ప్రభుత్వంచే నిర్వహించబడే విద్యాలయాల్లో ఎటువంటి మతబోధన పనికిరాదు. ప్రభుత్వంచే గుర్తించబడిన, లేక ప్రభుత్వ సహాయం పొందే విద్యాలయాల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో మత పరమైన ప్రార్థనలు కలాపాలు ఉండి ఉండవచ్చు. అయినప్పటికి విద్య అభ్యసించే విద్యార్థులు అటువంటి ప్రార్థనలలో, కార్యకలాపాల్లో విధిగా పాల్గొనకపోవచ్చు.

**ఆర్టికల్ 29 సాంస్కృతిక, విద్యా హక్కులు**

భారత భూభాగంలో ఏదో ఒక ప్రదేశంలో, ఏదో ఒక మతంలో ఉన్న కొందరు పౌరులు విలక్షణమైన భాషను గాని, లిపినిగాని లేక సంస్కృతిని గాని కలిగి ఉన్నట్లయితే, వారు ఆ భాష, లిపి, సంస్కృతిని పరిరక్షించుకునే హక్కును కలిగి ఉంటారు.

2) ప్రభుత్వంచే నిర్వహించబడే విద్యాలయాలలోగాని, లేక ప్రభుత్వ నిధులనుండి ఆర్థిక సహాయం పొందే విద్యాలయాలలోగాని పౌరులను (విద్యార్థులను) చేర్చుకునే విషయంలో కేవలం మతం, జాతి, కులం, భాషల ప్రాతిపదికపై వివక్షత చూపరాదు. అనగా, కేవలం ఆ కారణాలపై విద్యాలయ ప్రవేశాన్ని నిరాకరించరాదు.

అల్ప సంఖ్యాల సంక్షేమ రక్షణ. ప్రత్యేకమైన భాష, లిపి, సంస్కృతి, మత, జాతి పేరిట ఎవరినీ విద్యార్థిగా చేర్చుకొనుటకు నిరాకరించరాదు.

**ఆర్టికల్ 30**

**విద్యా సంస్థలను స్థాపించుట, నిర్వహించుట కొరకు అల్ప సంఖ్యాకులకు కల్పించిన రక్షణలు, హక్కులు**

1-ఎ) క్లాజు 1లో ఉదహరింపబడిన అల్ప సంఖ్యాక వర్గాలవారిచే స్తాపించబడి, నిర్వహించబడుతున్న విద్యా సంస్థలు ఆస్తులను తప్పనిసరిగా కలిగియుండుటకు సంబంధించిన శాసనములను రూపొందించే సందర్భంలో సదరు ఆస్తుల విలువను నిర్ధారించటంలోగాని, నిర్ణయించటంలోగాని క్లాజు (1) క్రింద అల్పసంఖ్యాక వర్గాలకు గల హక్కులకు ఎటువంటి భంగము కలుగరాదు. (ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితానుండి తొలగించుతూ 1978లో 44వ రాజ్యాంగ సవరణ చేయబడినప్పుడు ఈ క్లాజు అదనంగా చేర్చబడింది).

2) విద్యా సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేసే క్రమంలో అల్ప సంఖ్యాక వర్గాలచే నిర్వహించబడే విద్యాసంస్థల యెడల ఎటువంటి వివక్షతనూ చూపరాదు. ఆ విద్యాసంస్థ మత పరమైన అల్ప సంఖ్యాక వర్గానికి చెందినా, లేక భాషా పరమైన అల్ప సంఖ్యాక వర్గానికి చెందినా ఇదే నియమం వర్తిస్తుంది.

1) అల్ప సంఖ్యాకులందరికీ మతపరమైనవి అయినా లేక భాషా పరమైనవైనా, వారి సంక్షేమం కొరకు ప్రత్యేకమైన విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకొనే హక్కు ఉన్నది. ఎ) అల్ప సంఖ్యాకుల విద్యాసంస్థలను వాటి ఆస్తులను ప్రభుత్వం సేకరించదలిస్తే పరిహారం కింద ముట్టజెప్పే మొత్తము అల్పసంఖ్యాకుల హక్కులను నిర్మూలించే విధంగా ఉండరాదు.

2) విద్యా సంస్థలకు రాజ్యం మంజూరు చేసే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను అల్ప సంఖ్యాకులు నిర్వహించే సంస్థలకు నిరాకరించరాదు. అట్టి సంస్థ మతపరమైన అల్పసంఖ్యాకులదైనా లేక భాషాపరమైన అల్ప సంఖ్యాకులదైనా నిరాకరణకు కారణం అల్ప సంఖ్యాకులకు చెందిన సంస్థ అనేది ఒకటే అయితే నిరాకరణ రాజ్యాంగ శాసనబద్ధం కాదు.

**మతస్వేచ్ఛ - వివరణ:**

స్వాతంత్ర్యానంతరం కులాలవారీగా, ప్రాంతాలవారీగా, కుల దేవతలు, స్థానిక దేవతలు, దేవాలయాల నిర్మాణం, చర్చీలు, గురు ద్వారాలు, మసీదుల నిర్మాణం పెరుగుతూ వచ్చాయి. సాయిబాబా, సంతోషిమాత, గణేశ ఉత్సవాలు, దుర్గా నవరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున విస్తరించాయి. మాంసాహార దేవాలయాలు, శాఖాహార దేవాలయాలుగా మార్చబడుతూ వచ్చాయి. స్థానిక శూద్ర కులాల, పూజారుల స్థానంలో ఒకట్రెండు సామాజిక వర్గాలకు చెందినవారు పూజారులుగా విస్తరిస్తూ వచ్చారు. సమ్మక్క, సారక్క వంటి కొన్ని ఆదివాసీ పూజా విధానాల్లో ఆదివాసీలు కొనసాగుతున్నారు. పెళ్ళి, గృహప్రవేశం తదితర పుణ్యకార్యాల్లో ఒకట్రెండు సామాజిక వర్గాలు విస్తరిస్తూ వస్తున్నాయి. స్థానిక దేవతలకు, స్థానిక పూజారుల స్థానంలో ఈ సామాజిక వర్గాలు గలవారే ఆహ్వానించబడ్డారు. ఇలా మతస్వేచ్ఛ ధార్మిక రంగంలో అనేక పాయలుగా విస్తరిస్తూ వస్తున్నది.

**ప్రాచీనకాలం నుండి మతాల పరిణామం**

భారత దేశానికి అధికారిక మతం అంటూ ఏదీ లేదు. భారత రాజ్యాంగం లౌకిక, సామ్యవాద రాజ్యాంగం. భారతదేశం మత రాజ్యం కాదు. మతం వ్యక్తిగత విశ్వాసంగా పరిగణించి మత స్వేచ్ఛను అంగీకరించడం జరిగింది. బౌద్ధ మతాన్ని సమ్రాట్ అశోకుని కాలంలో ఆసియా దేశాల వ్యాప్తంగా ప్రచారం చేయడం, ప్రజలు స్వీకరించడం జరిగింది. తద్వారా సమస్త, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, భాష, భేదాలు సమసిపోయి ప్రజలు శాంతియుత సహజీవనం కొనసాగిస్తూ వచ్చారు. వృత్తులు, నైపుణ్యాలు విస్తరించాయి. సంపద సృష్టి బాగా పెరిగింది. ఏడో శతాబ్దంలో శంకరాచార్య బౌద్ధ మతాన్ని వెనక్కి నెట్టి ప్రస్తుత వర్ణ, కుల వ్యవస్థలను, కులాంతరాలను, కుల వివక్షను స్థాపించడంలో ప్రథమ పాత్ర నిర్వహించారు. గుప్తుల కాలంలో మనుధర్మ శాస్త్రాన్ని రూపొందింపజేసి బౌద్ధానికి వ్యతిరేకంగా వర్ణ, కుల వివక్షలను, అసమానతలను నిర్బంధంగా పాటించాలని ధర్మసూత్రాలు రూపొందించడం జరిగింది. భారతదేశం సమ్రాట్ అశోకుని నాలుగు సింహాల చిహ్నాన్ని, అశోకుని ధర్మ చక్రాన్ని స్వీకరించడం జరిగింది.

**అంబేద్కర్ బౌద్ధంలోకి మారడానికి**

అంబేద్కర్ బౌద్ధంలోకి మారడానికి హిందూ మతంలోని కుల వివక్ష, వర్ణ వివక్ష, మనుధర్మం, కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు, అంటరానితనం మొదలైనవి ప్రధాన కారణాలు. బౌద్ధాన్ని వీటికి అతీతంగా పునర్నిర్మించాలని నవబౌద్ధ యానాన్ని ప్రవచించారు. బౌద్ధంలోనే ప్రజాస్వామిక స్వభావం ఉందని, ప్రజాస్వామ్యానికి బౌద్ధంలోని సమానత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని డా॥ బి.ఆర్. అంబేద్కర్ మతమార్పిడి సందర్భంగా క్రైస్తవం, ఇస్లాంలను అధ్యయనం చేసి భారతదేశంలో పుట్టిన బౌద్ధాన్ని స్వీకరించాలని బౌద్ధం, బౌద్ధ ధర్మం అనే పుస్తకాన్ని రాశారు. బౌద్ధం అభివృద్ధి పతనాల గురించి రాహుల్ సాంకృత్యాయన్, అంబేద్కర్, కోశాంబి తదితరులు కారణాలను వెలికితీశారు. 1956లో విజయదశమి రోజున ఆరు లక్షలమందితో నాగపూర్‌లో అంబేద్కర్ బౌద్ధమత స్వీకార కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలా తిరిగి బౌద్ధానికి పునప్రతిష్ఠ చేసినట్లయింది. టిబెట్, చైనా, జపాన్, థాయిలాండ్ తదితర దేశాల్లో బౌద్ధ గ్రంథాలు ఎన్నో అనువాదమై కొనసాగుతున్నాయి. వాటిని ఇంగ్లీషులోకి అనువదిస్తూ భారతదేశంలో తిరిగి బౌద్ధ విస్తరణకు కృషి మొదలైంది. బౌద్ధ మత స్వీకారం తర్వాత మహారాష్ట్రలో బౌద్ధుల సంఖ్య పెరిగింది. వారికోసం ప్రత్యేకంగా రిజర్వేషన్ అవకాశం కూడా కల్పించబడింది. ప్రతియేటా విజయదశమి రోజున మూడు రోజులపాటు బౌద్ధదీక్ష దివస్ లక్షలాదిమందితో జరుగుతూ వస్తున్నది. క్రీ.శ. 2వ శతాబ్దం నుండి హిందూ బౌద్ధ మతాలకు పరస్పరం ఎలా మారుతూ వచ్చారో 'నాగశాల' కథలో చిత్రించాను. భర్తృహరి ఇలా అటునుండి ఇటు ఇటునుండి అటు 7 సార్లు మారాడట. నేడు మతాలు మారే స్వేచ్ఛఉంది కాని కులాలు మారే స్వేచ్ఛ లేకపోవడం విచిత్రమైన విషయం. కులాతీత వివాహాలు జరగడం దీనికి పరిష్కారం.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)



## ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

పరిగి :4 జూన్ ప్రజా పాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారిని ఏఓ శ్వేత కుమారి మరియు ఎస్సై రాజు శ్రీ రుద్ర ఫర్టిలైజర్ షాప్ లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణదారుల యజమానితో నకిలీ విత్తనాలు కానీ ఎక్స్పైరీ డేట్ అయిపోయిన మందులు కానీ అమ్మి నట్లయితే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని దోమ స్టేషన్ హౌస్ అధికారి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పందుల పెంపకం కోసం ప్రత్యేక స్థలాలు కేటాయిస్తాం షెడ్ల నిర్మాణం చేస్తాం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చేరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:పందుల పెంపకం కోసం స్థలం కేటాయించి షెడ్లు నిర్మిస్తామని పటాన్చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో ఎరుకుల సంఘం సభ్యులతో సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా%. పటాన్చేరు పరిధిలో పందుల పెంపకం దారులు, పందుల పెంపకం విషయంలో ప్రజలకు సహకరించాలని అన్నారు. విచ్చలవిడిగా రోడ్లపై పందులను వదిలేయకుండా ప్రత్యేక షెడ్ లను ఏర్పాటు చేసి అందులో పందులను పెంచుకోవాలని సూచించారు. ఇందుకోసం పటాన్చేరు లో స్థలాన్ని కేటాయిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి, పందుల పెంపకం దారులకు ప్రత్యేక నిధులు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కరోనా విజృంభిస్తున్న వేళ ఎరుకుల సంఘం వాళ్లంతా పందుల పెంపకం విషయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా పందుల పెంపకం దారుల అందరికీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రత్యేక స్థలాలు కేటాయిస్తారని చెప్పడం అభినందనీయమని అన్నారు. వారి జీవనోపాధి కోసం ప్రభుత్వం నుంచి లోన్లు వచ్చే విధంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎరుకల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, సంగారెడ్డి కుర్ర రాములు కుర్ర ఎల్లయ్య, బీహెచ్ఈఎల్ ఇంజనీర్ శంకరయ్య ,జిల్లా అధ్యక్షులు గోపాల్, పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య ,అమీన్పూర్ అధ్యక్షులు తమ్మయ్య ,పటాన్చెరు జనరల్ సెక్రటరీ రాజు, కోశాధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయాలపై రైతులకు ఫర్టిలైజర్ షాప్ ల యజమానులతో అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి భీమ్ రెడ్డి,ఏ డి ఏ సురేష్ బాబు**



గుమ్మడిదల,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో నకిలీ విత్తనాలు, ఫర్టిలైజర్స్ ఎరువులు నాణ్యత లోపం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయాలు జరపాలని డిఎస్పి భీమ్ రెడ్డి అన్నారు,ఆయన గుమ్మడిదల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నకిలీ విత్తనాల అవగాహన సదస్సులో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు నాణ్యతలేని ఎరువులు ఏమైనా విక్రయాలు జరిపినచో అట్టి షాపు యజమానులపై పీడీ యాక్ట్ చట్టాల క్రింద సంవత్సరం జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు ముఖ్యంగా గుమ్మడిదల మండలం గొప్ప వ్యవసాయ క్షేత్రమని, ఈ క్షేత్రంలో నకిలీ విత్తనాల కు తావు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ఆత్మహత్యలు జరగకుండా ఉండటానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నారని డిఎస్పీ భీమ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ, జడ్పిటిసి కుమార్ గౌడ్, సీఐ లాలు నాయక్, పటాన్చేరు ఎ డి ఎ సురేష్ బాబు, మండల వ్యవసాయ సమన్వయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ విజయ్ కృష్ణ, ఏవో ఎండి జావిద్, రైతులు తదితరులు పాల్గొన్నారు




## బయోపిక్ పుకార్లతో నాకేం సంబంధం లేదు



టీం ఇండియా కు చెందిన పలువురు క్రికెటర్ లకు సంబంధించిన బయోపిక్స్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిల్లో పలు సక్సెస్ అయ్యాయి. కేవలం క్రికెటర్ ల బయోపిక్ లు మాత్రమే కాకుండా పలు భాషలకు చెందిన ప్రముఖుల బయోపిక్ లు కూడా వచ్చి మెప్పించాయి. ఇక బయోపిక్ లకు సంబంధించిన సందడి వాతావరణం కంటిన్యూ అవుతూనే ఉంది. ప్రస్తుతం కొన్ని బయోపిక్ లు చర్చల దశలో ఉంటే మరి కొన్ని మాత్రం విడుదలకు సిద్దంగా ఉన్నాయి. ఈ సమయంలోనే టీమ్ ఇండియా క్రికెటర్ అశ్విన్ బయోపిక్ వార్తలు వస్తున్నాయి.తమిళ మీడియాలో టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ అశ్విన్ బయోపిక్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి.. అందుకు సంబంధించిన వర్క్ జరుగుతున్నట్లుగా పేర్కొన్నారు. అశ్విన్ పాత్రను తమిళ స్టార్ అశోక్ సెల్వన్ పోషించబోతున్నట్లుగా కూడా ప్రచారం జరిగింది. తమిళ మీడియాలో వస్తున్న ఆ వార్తలపై మొదట అశోక్ సెల్వన్ స్పందించాడు. మీడియాలో వస్తున్న పుకార్లకు తనకు సంబంధం లేదు అన్నట్లుగా కామెంట్స్ పెట్టి అశ్విన్ ను ట్విట్టర్ లో ట్యాగ్ చేశాడు.అశోక్ ట్వీట్ కు స్పందించిన అశ్విన్.. మొదట సీఎస్కే పార్ట్ స్క్రిప్ట్ సరి చేసి ఆ తర్వాత మన కలయిక గురంచి చర్చిద్దాం. అంతా ఒప్పుకున్న తర్వాత అప్పుడు మనం ఇద్దరం స్టెప్ వేద్దాం బ్రదర్ అంటూ ట్వీట్ చేశాడు. అశ్విన్ చాలా సమయస్ఫూర్తితో ఈ వ్యవహారంలో స్పందించాడు. బయోపిక్ చేయడం లేదు అని చెప్పకుండా ఇప్పుడు చేయడం లేదు అంటూ క్లారిటీ ఇచ్చేశాడు.

## 'పుష్ప' యాక్టర్ సెన్సేషనల్ డెసిషన్..!



%మలయాళం స్టార్ యాక్టర్ ఫాహద్ ఫాజిల్.. అంటే టాలీవుడ్ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదనే చెప్పాలి. త్వరలోనే తెలుగుతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నాడు. నిజానికి ఫాహద్ తెలుగు తప్ప మిగతా దక్షిణాది భాషలు తమిళ కన్నడ భాషల్లో చాలా ఫేమస్. ఎందుకంటే ఆ భాషల్లో చేసిన సినిమాలే అంతటి గుర్తింపు తీసుకొచ్చాయి. అలాగే అద్భుతమైన తన టాలెంట్ తో ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటున్నాడు. ప్రస్తుతం ఫాహద్ తన కెరీర్లో మొదటిసారి పాన్ ఇండియా మూవీలో కనిపించనున్నాడు. ఆ సినిమానే పుష్ప. పుష్పలో ఫాహద్ ఆల్రెడీ ఓ ఇంపార్టెంట్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాకపోతే ఈ సినిమాలో నెగటివ్ టచ్ ఉన్న రోల్ అని తెలుస్తుంది.అంటే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తో ఢీకొనే క్యారెక్టర్ తో ఫాహద్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడట. ఇప్పటివరకు ఫాజిల్ నటన గురించి మలయాళం తమిళం ప్రేక్షకులకే తెలుసు. పుష్ప తర్వాత ఫాహద్ నటన గురించి తెలుగుతో పాటు ఇతర భాషల వారు కూడా చూడనున్నారు. అలాగే పుష్ప రిలీజ్ అయ్యాక ఫాహద్ కు తెలుగులో బిగ్గెస్ట్ ఫ్యాన్ బేస్ ఏర్పడే అవకాశం ఉంది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తన క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో స్పందించాడు ఫాహద్. ఆయన మాట్లాడుతూ.. పుష్ప సినిమాలో తన క్యారెక్టర్ చాలా ఫ్రెష్ గా.. తను ఇంతవరకు చేయని డిఫరెంట్ రోల్ ఇది' అని చెప్పి ఆసక్తి పెంచేసాడు.తాజాగా ఈ సినిమాలో ఫాహద్ క్యారెక్టర్ డబ్బింగ్ గురించి ఇండస్ట్రీలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఏంటంటే.. ఇటీవలే ఫాహద్ – సాయిపల్లవి నటించిన 'అనుకోని అతిథి' మూవీ తెలుగులో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. అయితే ఆ సినిమాలో ఫాహద్ క్యారెక్టర్ కు తెలుగు హీరో తరుణ్ డబ్బింగ్ చెప్పాడు. అయితే ఇప్పుడు తెరకెక్కుతున్న పుష్పలో కూడా ఫాహద్ క్యారెక్టర్ కు తరుణ్ డబ్బింగ్ చెప్పనున్నట్లు పుకార్లు వెల్లువెత్తాయి. కానీ తాజా సమాచారం ప్రకారం.. ఆ వార్తల్లో నిజం లేదని.. ఫాహద్ స్వయంగా తెలుగు డబ్బింగ్ చెప్పుకునేందుకు సన్నద్ధం అవుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. అందుకోసం ఫాహద్ ఆల్రెడీ తెలుగు భాషను ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ నేర్చుకుంటున్నట్లు.. అందులోను చిత్తూరు యాస కాబట్టి బాగా కష్టపడుతున్నాడని టాక్. మొత్తానికి ఈ హీరో తన వాయిస్ తెలుగు ప్రేక్షకులకు వినిపించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తుంది. చూడాలి మరి యాక్టింగ్ అండ్ వాయిస్ తో ఎలా ఇంప్రెస్స్ చేస్తాడో!

# పెళ్లి నేపథ్యంలో కాజల్ ఇంట్రెస్టింగ్ మూవీ



2007లో లక్ష్మి కళ్యాణం చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది చందమామ కాజల్. చందమామ- మగధీర లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించాక స్టార్ హీరోయిన్ గా వెనుదిరిగి చూడాల్సిన పని లేకుండా రెండు దశాబ్దాల కెరీర్ బండిని సునాయాసంగా నడిపించేసింది. ఈ జర్నీలో కాజల్ తమిళం హిందీలోనూ సత్తా చాటే ప్రయత్నం చేసింది.తెలుగు తమిళంలో అగ్ర హీరోల సరసన నటిస్తూ ఇప్పటికీ కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి సరసన ఆచార్యలో నటిస్తున్న కాజల్ భారతీయుడు 2లోనూ కథానాయిక. నాగార్జున- ప్రవీణ్ సత్తారు చిత్రంలోనూ కాజల్ నాయిక. ఇతర చిత్రాలతోనూ కెరీర్ పరంగా బిజీగా ఉంది.తాజాగా చందమామ మరో క్రేజీ ప్రాజెక్ట్ కి సంతకం చేశారు. తథాగతట సింఘ దర్శకత్వంలో %--%ఉమ%--% అనే చిత్రంలో లీడ్ పాత్రను పోషిస్తోంది. ఇది పెళ్లి నేపథ్యంలో ఫ్యామిలీ డ్రామా కథాంశంతో తెరకెక్కనుంది. పూర్వీకులకు చెందిన పాత కాలం ఇంట్లో పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండగా ఒక అపరిచితురాలైన ఉమా రాకతో ఇంట్లో ఎలాంటి ట్విస్టు బయటపడింది? అన్నది తెరపై చూడాల్సిందే.అవిషేక్ ఘోష్ (అవ్మా మీడియా) %డ% మంత్రరాజ్ పాలివాల్ (మిరాజ్ గ్రూప్) ఈ చిత్రానికి నిర్మాతలు. అన్ని కోవిడ్ -19 ప్రోటోకాల్ లను పరిగణనలోకి తీసుకొని 2021 సెకండాఫ్ లో ఒకే సుదీర్ఘ షెడ్యూల్ లో ఈ సినిమాని పూర్తి చేస్తారట. ఇతర తారాగణం వివరాలు త్వరలో వెల్లడి కానున్నారు.తాజాగా కాజల్ ట్విట్టర్ లో స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. ఇది తన ఫిట్నెస్ సెషన్స్ నుంచి షేర్ చేసిన ఫోటో. కాజల్ బ్లూ స్పోర్ట్ డ్రెస్ లో ఎంతో అందంగా ఫిట్ గా కనిపిస్తోంది.

## ఆ హీరో విషయంలో బడా నిర్మాత ముందే జాగ్రత్తపడుతున్నాడా..??



కొన్ని సార్లు చిత్రపరిశ్రమలో రిలీజ్ అయిన టువంటి సినిమాలు వెంటనే ఎంతవరకు వసూల్ చేయగలుగుతుంది అనేది అంచనా వేయలేము. కానీ ఎంతవరకు వసూల్ చేస్తే హిట్ అవుతుంది అనేది మాత్రం అంచనా వేస్తుంటారు. అయితే కొన్నిసార్లు సినిమా ట్రైలర్ అదిరిపోయినా సినిమాలో ఏదైనా లోటు కనిపిస్తే మాత్రం వసూళ్లు రాబట్టడం కష్టమే. అలాగని ట్రైలర్ బాలేకపోతే సినిమాలు ఆడవనే రూల్ కూడా లేదు. సినిమా రిలీజ్ అయ్యాక పాజిటివ్ టాక్ వస్తే మాత్రం ఎవరు ఆపలేరు. అలాంటి సినిమాలకు జనాలు వద్దన్నా పరిగెత్తుకుంటూ వస్తారు.విడుదలైన ప్రారంభంలో ఎంత జోరు చూపించినా తర్వాత మెల్లగా కలెక్షన్స్ తగ్గుముఖం పట్టే అవకాశం అన్ని సినిమాలకు ఉంటుంది. కానీ కొన్ని సినిమాలు ట్రైలర్ తో బజ్ క్రియేట్ చేసినా స్టార్స్ తో ప్రమోషన్స్ చేయించినా సినిమాలో కంటెంట్ కరెక్ట్ గా లేకపోతే ఆ సినిమాను ఎవరు హిట్ చేయించలేరు. టాలీవుడ్ మేటి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి తనయుడు శ్రీసింహా కథానాయకుడుగా 'తెల్లవారితే గురువారం' అనే సినిమా ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే. మొదటి ప్రయత్నంగా డార్క్ కామెడీ థ్రిల్లర్ 'మత్తువదలరా' అనే సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన శ్రీసింహా రెండో సినిమాగా 'తెల్లవారితే గురువారం' చేసాడు.మొదటి సినిమాతోనే మంచి ఇంప్రెషన్ తెచ్చుకున్న శ్రీసింహా రెండో ప్రయత్నంగా రొమాంటిక్ లవ్ స్టోరీతో వచ్చాడు. కానీ సినిమాలో ఏదో లోపించడం కారణంగా సినిమా ఫ్లాప్ అయింది. అయితే ప్రస్తుతం శ్రీసింహా మూడో సినిమా గురించి ఇండస్ట్రీ వర్గాలలో టాక్ నడుస్తుంది. ఏంటంటే.. ఈ హీరో తదుపరి సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో చేయనున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే తెల్లవారితే గురువారం సినిమా ఫ్లాప్ అవ్వడంతో నిర్మాత సురేష్ బాబు తమ సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని టాక్. అందుకే ఈసారి తమ నిర్మాణంలో ఫ్లాప్ అనే మాట రాకూడదని స్క్రిప్ట్ విషయంలో మార్పులు సూచించి.. బడ్జెట్ విషయంలో కూడా ఓ ప్రణాళిక రెడీ చేస్తున్నట్లు సమాచారం. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలంటే కొంతకాలం వెయిట్ చేయాల్సిందే.




## హరిహర వీరమల్లు గురించి ఇస్మార్ట్ గర్ల్ వ్యాఖ్యలు


ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హీరోయిన్ గా మొదటి సక్సెస్ ను దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇన్ని రోజులు ఆ సినిమా విషయమై అధికారికంగా స్పందించేందుకు నో చెప్పిన నిధి అగర్వాల్ ఎట్టకేలకు స్పందించింది. తన జీవితంలోనే గొప్ప అవకాశం అంటూ ఆకాశానికి ఎత్తేసింది.పవన్ కళ్యాణ్ వంటి గొప్ప స్టార్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటి వరకు నా కెరీర్ లో వచ్చిన ఆఫర్లలో ఇదే బిగ్గెస్ట్ ఆఫర్ గా చెప్పుకొచ్చింది. ఈ ఆఫర్ లైఫ్ టైమ్ గొప్ప అచీవ్ మెంట్ గా తాను భావిస్తున్నట్లుగా పేర్కొంది. పవన్ కళ్యాణ్ తో షూటింగ్ లో జాయిన్ అయ్యేందుకు వెయిట్ చేస్తున్నట్లుగా ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తి అయినట్లుగా నిర్మాత ఏఎం రత్నం ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. సినిమా చిత్రీకరణ కోసం యూనిట్ సభ్యులు అంతా కూడా ఎదురు చూస్తున్నారని.. కాస్త పరిస్థితులు అనుకూలించిన వెంటనే షూటింగ్ ను మొదలు పెట్టబోతున్నట్లుగా చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని చెబుతున్నారు.

# కాస్త తేడా కొట్టిన సామ్ తమిళ కెరీర్ ఖతం




సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఫస్ట్ వెబ్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్ 2 స్ట్రీమింగ్ ప్రారంభం అయ్యింది. ఈ వెబ్ సిరీస్ లో సమంత రాజీ పాత్రలో కనిపిస్తుంది. ట్రైలర్ లో చూపించినదాని ప్రకారం ఈ వెబ్ సిరీస్ లో ఆమె ఒక ఉగ్రవాదిగా కనిపించింది. ఆమె లుక్ మరియు ఆమె లాంగ్వేజ్ వెబ్ సిరీస్ పై అంచనాలు పెంచాయి. అదే సమయంలో తమిళ సినీ వర్గాల వారితో పాటు అంతా కూడా ఈ విషయమై అగ్గి మీద గుగ్గిలం అన్నట్లుగా మండి పడుతున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 లో సమంత పాత్రను పూర్తిగా తొలగించాల్సిందే అన్నట్లుగా తమిళ వర్గాల వారు డిమాండ్ చేశారు.తమిళంలో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు కాస్త సమయం పట్టేలా ఉంది. వివాదం మరీ ముదిరే అవకాశం ఉన్న కారణంగా ప్రాంతీయ భాషల్లో స్ట్రీమింగ్ ను కాస్త ఆలస్యం చేస్తున్నారు. దానికి తోడు అన్ని ఎపిసోడ్ లు ఒకే సారి కాకుండా విడుతల వారిగా స్ట్రీమింగ్ చేస్తున్నారు. కనుక తమిళులు కాస్త సైలెంట్ గానే ఉంటారు అనే టాక్ వినిపిస్తుంది. ఒక వేళ సమంత పాత్ర మరీ తమిళులకు వ్యతిరేకంగా ఉంటే మాత్రం ఖచ్చితంగా ఆమె పై వారి కోపం ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.వెబ్ సిరీస్ లో సమంత పాత్ర పై దర్శకులు పదే పదే స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయినా కూడా కొందరు మాత్రం వెబ్ సిరీస్ పై కోపంతోనే ఉన్నారు. వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అయిన తర్వాత అందులో సమంత పాత్ర తేడా కొడితే ఖచ్చితంగా తమిళులు ఒప్పుకునే పరిస్థితి లేదు. ఆమెను తమిళ సినీ ఇండస్ట్రీ నుండి బహిష్కరించాల్సిందే అంటూ డిమాండ్ చేస్తారు. వీటన్నింటిని సమంత ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# జక్కన్న శిష్యుడి 'ఆకాశవాణి' విడుదల వాయిదా..!




రాజమౌళి శిష్యుడు అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "ఆకాశవాణి". విలక్షణ నటుడు సముద్రఖని – వినయ్ వర్మ – తేజ కాకుమాను – ప్రశాంత్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. ఏయూ అండ్ ఐ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఎ.పద్మనాభరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు – టీజర్ – 'మన కోన' పాట మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే కరోనా పరిస్థితుల వల్ల విడుదల చేయలేకపోయారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఆకాశవాణి' చిత్ర బృందం ఓ ప్రకటన ఇచ్చింది."సాధారణ పరిస్థితులు ఉండుంటే ఈరోజు 'ఆకాశవాణి' సినిమాని చూసి మనందరం సెలబ్రేట్ చేసుకునే వాళ్ళం. ఈ టెస్టింగ్ టైంలో అందరు ఇంట్లో ఉంటూ సేఫ్ గా ఉండటం ముఖ్యం. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల వాయిదా వేస్తున్నాం. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్ ప్రకటించబడుతుంది'' అని మేకర్స్ పేర్కొన్నారు. కాగా విభిన్నమైన కథాంశంతో రాబోతున్న ఈ చిత్రానికి ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్నారు. కాల భైరవ సంగీతం సమకూరుస్తున్నారు. సురేశ్ రగుతు సినిమాటోగ్రఫీ అందించగా.. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వారా వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989